నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం ఫిబ్రవరి 14, 2024 www.navatelangana.com

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని మహానుభావులను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సుస్థిర స్థానం కల్పించుకోవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక వరంగల్ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. మండలంలోని రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్ లు బహుకరించారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించడం కోసంఎంతగానో కృషిచేయాలని, ప్రతి విద్యార్థి ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు ఇష్టంతో కష్టపడి మంచి ఫలితాలు పొందాలని, తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు దామోదర్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, మైపాల్, శోభన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని డీఎంకు వినతి



నవతెలంగాణ-నల్లబెల్లి

ఉన్నత చదువులకు గ్రామం నుండి వెళ్లాలంటే సమయానికి చేరుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని మండలంలోని కొండాపురం విద్యార్థులు, యువకులు మంగళవారం ఆర్టీసీ నర్సంపేట డీఎం ప్రసన్న లక్ష్మికి ఆసరవెల్లి వచ్చే బస్సును కొండాపురం గ్రామానికి వచ్చేలా అవకాశం కల్పించాలని వినతి పత్రం అందించారు. గత నాలుగేళ్లుగా కొండాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం కల్పిస్తారని వాహనాలకు అడ్డుగా ఉండే కరెంటు స్తంభాలను, వేలాడుతూ ఉండే కరెంటు వైర్లను యువకులు కరెంటు అధికారులు కలిసి మరమ్మత్తులు చేశామని ఆర్టీసీ డిఎంకు తెలుపగా త్వరలోనే కొండాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు అసెంబ్లీకి రాని కేసీఆర్

- కేసీఆర్ కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చామనడం పచ్చి అబద్ధం
- లక్ష కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వలేదు
- రూ.94 కోట్లు ఖర్చు చేసి నీళ్లు ఇచ్చింది 98,570 ఎకరాలకు మాత్రమే
- కరెంటు బిల్లులే ప్రతి ఏటా రూ.10,500 కోట్లు ఖర్చు అవుతోంది
- మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే మాజీ సీఎం, శాసనసభా ప్రతిపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇరిగేషన్ అధికారులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ శాసనసభకు కేసీఆర్ వస్తే ఆయనను గౌరవిస్తామని, శాసనసభకు రాకుండా కాలువిరిగిన కేసీఆర్ నల్గొండలో సభకు హాజరయ్యారన్నారు. రాష్ట్రంలో అన్ని పాపాలకు కారకుడే కేసీఆర్ అన్నారు. సానుభూతి పొందడానికే కేసీఆర్ నల్గొండలో సభపెట్టారన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి కుర్చీ కోల్పోవడం వల్ల ఇప్పుడు కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకొచ్చార న్నారు. నేడు జరిగే శాసనసభకు ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరుకావాలని సీఎం రేవంతర్‌రెడ్డి బహిరంగంగా మరోమారు ఆహ్వానించారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శాసనసభలో ప్రాజెక్టులపై శ్వేత పత్రం ప్రవేశపెట్టనున్నారని దీనిపై కేసీఆర్ తనఅపారమైన అనుభవాన్ని క్రోడీకరించి విలువైన సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు. ఈ పర్యటనకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించినా బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రమే హాజరుకాలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య చీకటి ఒప్పందం ఉందన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిపై మాట్లాడిన బీజేపీ ఎమ్మెల్యేలను ఈ పర్యటనకు రాకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకున్నారన్నారు. మమ్మ ల్ని వెంటాడుతామని కేసీఆర్ అంటున్నారని, మేము అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రజల మధ్యలోనే ఉంటున్నామని, వారి నుంచి నేరుగా సలహాలు తీసుకుంటున్నామన్నారు. మమ్మల్నీ భయపెట్టి, బెదిరించి బ్లాక్ మేయిల్ చేసి కేసీఆర్ బతకాలని అనుకుంటున్నాడని ఎద్దేవా చేశారు.

రూ.94వేల కోట్ల ప్రజాధనం ఖర్చుపెట్టి కేవలం 90 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరందించారన్నారు. మంగళవారం మేడిగడ్డ బ్యారేజీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు మీడియా ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయి పగుళ్లు వచ్చిన 20వ పిల్లర్‌ను పరిశీలించారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ సుధా కర్‌రెడ్డి ప్రాజెక్టు పనులపై అదేవిధంగా మేడిగడ్డ ప్రాజెక్టు దె బ్బతిన్న ప్రాంతంలో వచ్చిన సాంకేతిక సమస్యలపై పవర్ ప్లాంట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ డీజీ రాజీవ్‌రతన్ వారి విచారణలో బహిర్గతమైన విషయాలను వెల్లడించారు.

అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.94 కోట్ల వ్యయానికి సంబంధించి రూ.61వేల కోట్లను మనందరిని తాకట్టుపెట్టి తీసుకొచ్చారన్నారు. మరో రూ.30వేల కోట్లు ప్రజలు చెల్లించిన పన్నుల నుంచి ఖర్చు చేశారన్నారు. ఈ ప్రాజెక్టు గతంలో నాడు మాజీ సీఎం వైఎస్ హయంలోనే రూ.38వేల కోట్ల ఖర్చుతో 16 లక్షల ఎకరాలకు సాగునీరందించామన్నారు. రీ ఇంజనీరింగ్ పేరిట మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేశారన్నారు. మరో రూ.40వేల కోట్లు ఖర్చు చేస్తేనే ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందన్నారు. మేడిగడ్డబ్యారేజీలో 11నుంచి12 టీఎంసీల నీరు నిల్వచేసి ఫోటోలు తీసి గోదావరి కళ అని ప్రచారం చేశార న్నారు. దెబ్బతిన్న మేడిగడ్డ బ్యారేజీకి రూ.18వందల కోట్లు ఖర్చు చేశారని ఈ నష్టానికి బాధ్యులెవరని ప్రశ్నించారు. ఇది బారీ కుంభకోణమని దీని విషయం కేబినెట్‌లో చర్చించి ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

2023 అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోతే దానికి చీఫ్ డిజైనర్ అని చెప్పుకున్న కేసీఆర్ నేటికి మాట్లాడడం లేదని చాలా దురదృష్టకరమన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) తన నివేదికలో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని తేల్చి చెప్పిందన్నారు. ప్రీ మాన్‌సూన్, పోస్టుమాన్‌సూన్ బ్యారేజీని కనీస మాత్రంగా మేయింటేన్ చేయలేదని విజిలెన్స్ నివేదిక పేర్కొందన్నారు.







తెలంగాణ ప్రజల గుండెపగుళ్లు :

సీపీఐ లీడర్ కూనంనేని సాంబశివరావు

కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లు తెలంగాణ ప్రజల గుండె పగుళ్లని సీపీఐ శాసనసభా పక్షనేత కూనంనేని సాంబశివరావు అభివర్ణించారు. మనదేశంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అతిపెద్ద కుంభకోణమని చెప్పారు. ఎంత పెద్దప్రాజెక్టు అయినా మూడేండ్లలో పూర్తి చేయడం సాధ్యం కాదని అలా చేసినందునే మేడిగడ్డ కుంగిపోయిందన్నారు. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోను లోపాలున్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. కృష్ణా బ్యారేజీలోనే 3టీఎంసీల నీటిని నిల్వచేస్తే లక్షల ఎ కరాలకు సాగునీరందుతుందన్నారు. అలాంటిది మేడిగడ్డ బ్యారేజీలో భారీగా నీటి నిల్వచేయడం వల్లే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఇలాంటి లోప భూయిష్టమైన నిర్మాణాన్ని, డిజైన్ చేసిన వారిని ఎల్ అండ్‌టీ కంపెనీ యాజమన్యాన్ని జైల్లో పెట్టాలన్నారు. ఈ ప్రాజెక్టులో జరిగిన లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మా మద్దతు ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఇరిగేషన్, పోలీసు శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్

నవతెలంగాణ-నర్సంపేట



బీజేపీ అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతి రేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ. అబ్బాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో సీపీఐ(ఎం) నియోజకవర్గం ముఖ్యనాయకులకు స్టడీ సర్కిల్ సమావేశం జిల్లా కార్యదర్శి సభ్యులు ఈసంపెల్లి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ.అబ్బాస్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి తొమ్మిదేండ్లలో ప్రజాసమస్యలను విస్మరిస్తూ ప్రజలు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసీ, బ్యాంకింగ్, బీఎస్ఎన్ఎల్, విమానయానం, రైల్వేలను, బొగ్గు ఉత్పత్తి సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడం కోసం ప్రయివేటీకరణ చేయడానికి పూనుకుందని తెలిపారు. ఇందుకోసమే ప్రభుత్వరంగ సంస్థలను మొత్తంగా కారుచౌకగా ఆదానీ కంపెనీకి అప్పగిస్తుందన్నారు. మతాన్ని కేంద్రంగా చేసుకొని మత విద్వేషాలను రగిలిస్తుందన్నారు. ఇటీవల మణిపూర్ ఘటన ఇందుకు రుజువు చేస్తుందన్నారు. తిరిగి బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మతకలహాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్త చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి నష్టం ప్రయత్నం చేస్తుందన్నారు. నల్లా చట్టాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రైతులు ముక్తకంఠంతో వ్యతిరేకించారన్నారు. యేడాదిపాటు సాగిన ఈ పోరాటంలో 700మంది అమాయక రైతులనుబలిగొన్న చరిత్ర బీజేపీకే దక్కుతుందని విమర్శించారు. కేంద్రం దిగొచ్చి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసినట్టే చేసి ఆ ప్రమాదం ఇంకా పొంచిఉందని రైతులు గుర్తించాలన్నారు. ఒక వైపు విద్య వైద్యానికి నిధుల కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఉన్నత విద్య నభ్యసిస్తే వారికి ఉద్యోగ కల్పన చేయడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ కారణంగా దేశంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తుందన్నారు.

ఈ సమస్యలన్నింటిని పరిష్కరించే బాధ్యతల నుండి బీజేపీ తప్పుకొంటుందని, మతం వైపు మత భావాల వైపు ఆలోచింపజేసే విధంగా మౌలిక సమస్యలను ప్రజలు మరిచిపోయేలా వారి ఆలోచనల మీద మతభావాలను బలవంతంగా చొప్పిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు బుర్రి ఆంజనేయులు, అక్కపెల్లి సుధాకర్,పెండ్యాల సారయ్య, మొగులోజు శారద, కంది కొండ రాజు, జగన్నాధం కార్తీక్, కలకోట అనిల్, వజ్జంతి విజయ,ఎండీ.ఫరిదా, బిట్ర స్వప్నలక్ష్మి సింగారపు బాబు, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

సంరక్షణ కేంద్రానికి మైనర్ బాలిక తరలింపు

నవతెలంగాణ-రాయపర్తి



బాల్య వివాహం చేసుకున్న మైనర్ బాలికను చైల్డ్ లైన్ అధికారులు వరంగల్ బాలికల సంరక్షణ కేంద్రానికి తరలించిన ఘటన మంగళవారం మం డలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లాకు చెందిన 15 ఏళ్ల మైనర్ బాలికను మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన 30 ఏళ్ల చిర్ర హరీష్ వెంకటేశ్వరపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వివాహం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న వరంగల్ బాలల సంరక్షణ అధికారులు ఆలయానికి చేరుకొని బాలికను వరంగల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు మైనర్ బాలికను స్థానికంగా ఉన్నటువంటి బాలికల సంరక్షణ కేంద్రంలో పెట్టడం జరిగింది అని వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇంచార్జ్ డి.రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ విజయలక్ష్మి, లీగల్ ఆఫీసర్ సురేష్, కౌన్సిలర్ నరసింహస్వామి, చైల్డ్‌హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ కె శ్వేత, కానిస్టేబుల్ కత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆటో ట్రాలీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-ఖానాపురం



రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఆటోట్రాలీ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో మరణించిన సంఘటన మండలంలోని బుధరావుపేట సమీపంలోని నేషనల్ హైవే 365పై చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మాధవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం షేక్ సయ్యద్ (45) మంగళవారం బ్యాండ్ వాయించి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో గూడూరు నుండి నర్సంపేటకు వెళ్తున్న ఆటో ట్రాలీ డ్రైవర్ అతివేగంగా నడుపుతూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న సయ్యద్ ని ఢీకొట్టింది. గాయాలతో రోడ్డుపైన పడి ఉన్న తండ్రిని గమనించిన కుమారుడు బంధువులకు సమాచారం అందించడంతో బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి మరణించినట్లు తెలిపారు. మృతుని కుమారుడు యాకూబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళల రక్షణకై ప్రత్యేక నిఘాపటిష్టం

నవతెలంగాణ-నర్సంపేట



మహిళల రక్షణకై ప్రత్యేక నిఘా పటిష్టం చేస్తామని సీఐ రమణమూర్తి అన్నారు. మంగళవారం పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడు తూ ఇటీవల యువతులు మిస్సింగ్ కేసులు ఎక్కువగా నమోదు కావడం ఆందోళనకరమన్నారు. మహిళల రక్షణ చర్యలు ముమ్మరం చేయడానికి ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని తెలిపారు. 100 డయల్‌కు కాల్ చేసినట్లయితే తక్షణమే తగు సహాయం అందజేస్తామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకై త్వరలో మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరిస్తామని తెలిపారు. గంజాయి సిగరేట్‌ల అమ్మకాలపై కఠిన చర్యలు చేపడుతామన్నారు. యువత గంజాయికి బానిస అవుతుందని, పట్టణ శివారుల్లోని బహిరంగ ప్రదేశాలలో గంజాయి, మద్యం తాగుతూ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం శిక్షిస్తామన్నారు. దొంగతనాలను చోటుచేసుకొనకుండా రాత్రి వేళలల్లో గస్తీ బృందాలను అప్రమత్తం చేస్తామని చెప్పారు.

సీసీ కెమెరాలను పునరుద్ధిస్తామని తెలిపారు. అనుమానుతిలు కన్పిస్తే సమాచారం అందజేయాలని కోరారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతల చర్యలు కట్టుదిట్టం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెలో హమాలీలు భాగస్వాములు కావాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో వరంగల్ రైల్వే గుడ్‌సెట్ హమాలీ కార్మికులు పాల్గొనాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణబంద్ జయప్రదం చేయాలని కోరుతూ వరంగల్ రైల్వేహమాలీ కార్మికులు రూపొందించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ రైల్వేతో సహ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తుందన్నారు. ప్రజలకు తగిన ఆదాయ, ఉపాధి, ఆరోగ్య భద్రత కల్పించకుండా బీజేపీ ప్రభుత్వం అమలు పరుస్తున్న కార్పొరేట్ మతతత్వ విధానాలను అడ్డుకోవడానికి ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణబంద్ నిర్వహించాలని జెయింట్ ప్లాట్‌ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.

ఈ సమ్మెలో రైల్వే కాంట్రాక్టు కార్మికులు, గుడ్ సెట్ హమాలీ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుడ్ సెట్ యూనియన్ ప్రతినిధులు యూసఫ్, నారాయణ, రమేష్, రాజు, వెంకట్, రాఘవరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌లో ...

ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో వ్యవసాయ మార్కెట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి అక్కేనపల్లి యాదగిరి పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో యాదగిరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల పరం చేస్తుందని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలను తెగ నమ్ముతుందన్నారు. కార్మికులు మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదారులుగా ఉన్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

మోడీ విధానాలపై 16న దేశ వ్యాప్త సమ్మె

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-వరంగల్

మోడీ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న కార్మిక సమ్మె, గ్రామీణబంద్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రాంతీయ పరిశోధన కేంద్రం లోని ఏడీఆర్ కు సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం ఉద్యోగులు కార్మికుల వద్ద సమ్మె కరపత్రాలు పంపిణీ చేసి సంతకాలు సేకరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఇరవై తొమ్మిది చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి యాజమాన్యాల దోపిడీకి చట్టబద్ధ అవకాశాన్ని కల్పించాడని, మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు.దేశ రైతాంగం మోడీ తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, 13 నెలలుగా ఢిల్లీ రాజధానిని కేంద్రంగా చేసుకొని పెద్ద ఎత్తున పోరాడిన ఫలితంగా మోడీ ప్రభుత్వం రైతువ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటిచిన సందర్భంగా ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కారని గుర్తు చేశా రు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక పారిశ్రామిక సమ్మెను, గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు రవి, సీఐటీయూ యూనియన్ నాయకులు ఎస్ సురేష్, ఎస్.రఘులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

- బల్దియా ఇంచార్జి కమిషనర్ రాధిక గుప్తా



నవతెలంగాణ-వరంగల్

ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని బల్దియా బల్దియా ఇంచార్జి కమిషనర్ రాధిక గుప్తా అన్నారు. బల్దియా పరిధి లోని వ్యాపార యజమాన్యాలు, దుకాణ దారులు తెలంగాణ రాష్ట్ర పురపాలికల చట్టం 2019 సెక్షన్ 158 ప్రకారంవ్యాపారాలు కొనసాగించుటకు మహా నగరపాలక సంస్థ వరంగల్ నుండి విధిగా అనుమతి పత్రం, అనుమతి రెన్యువల్ (ట్రేడ్ లైసెన్స్) తప్పనిసరని, ఎవరైనా అనుమతి లేకుండా వ్యాపారం కొనసాగించినచో వారికి జూన్ నెలలోపు లైసెన్స్ ఫీజు మొత్తంలో 25 శాతం జులై నుండి 50 శాతం పెనాల్టీతో వసూలు చేయబడునని, ట్రేడ్ లైసెన్స్ ఉన్న వారు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో డిమాండ్ జెనెరేట్ అవుతుందని, మార్చి నెలాఖరు వరకు అపరాధరుసుము లేకుండా ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలని, ఏప్రిల్ 1నుండి 25శాతం అపరాధ రుసుము విధించబడుతుందని, మే1 నుండి 50 శాతం అపరాధ రుసుము విధించబడుతుందని అన్నారు. ఫిబ్రవరి 15 లోగా ట్రేడ్ ఫీ చెల్లించాలని లేకుంటే తెలంగాణ పురపాలికల చట్టం 2019లోని సెక్షన్ 264 ప్రకారం ఎవరయితే అనుమతి,రెన్యువల్ లేకుండా వ్యాపారం చేస్తారో వారి దుకాణాన్ని మూసివేయు అధికారం జీడబ్ల్యుఎంసీ కి కలదని, కావున వ్యాపార సంస్థ, వ్యాపార దుకాణం లైసెన్స్ తీసికొవాలని లేనిచో దుకాణాన్ని సీజ్ చేయబడుతుందన్నారు.

కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను కలిసిన వరంగల్ డీఆర్‌డిఓ కౌసల్యదేవి



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ డీఆర్డిఓ బాధ్యతలు చేపట్టిన కౌసల్య దేవి మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.ఎన్నికల బదిలీల్లో భాగంగా సిద్దిపేట జిల్లా ఎడిషనల్ డిఆర్డిఏ గా పనిచేస్తు బదిలీ అయిన జె కౌసల్యాదేవి మంగళవారం డీఆర్డీఓ గా బాధ్యతలు చేపట్టారు .డీఆర్డీఓ గా పనిచేసిన సంపత్ రావు జగిత్యాల జిల్లాకు బదిలైనారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఏకశిల విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఇన్స్పైర్ అండ్ నేషనల్ సైన్స్ డే సందర్భంగా వరంగల్ నగరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నేషనల్ సైన్స్‌సెంటర్ ఆధ్వర్యంలో వివిధ అంశాల్లో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో శివనగర్ లోని ఏకశిలా డిజి స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకాగా పాఠశాల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అంధులు ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకునే విధంగా నూతన పరికరం ఆవిష్కరించిన లత శ్రీ, ఎలక్ట్రానిక్ వేస్ట్ ఎలా తగ్గించాలి అనే అంశంపై ఉపన్యాస పోటీలలో ఎండి.సమారిమ్, సేవ్ వాటర్ చిత్ర లేఖనం పోటీలలో సహస్ర, ఇతర విభాగాలలో చంద్ర నయన్, లక్ష్మీ శరణ్య లు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లవకుమార్ పాల్గొన్నారు.

అమర జవానులకు కొవ్వొత్తులతో నివాళి

నవతెలంగాణ-శాయంపేట



జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా జిల్లా వద్ద భారత సిఆర్పిఎఫ్ జవానులు వెళ్తున్న బస్సు వద్ద మానవ బాంబు రూపంలో టెర్రరిస్ట్ దాడిలో 40 మంది భారత జవాన్లు అమరులయ్యారు. ఆ దాడిలో అమరులైన జవాన్లను స్మరిస్తూ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం కొవ్వొత్తులతో వీర జవాన్లకు నివాళులర్పించారు.

వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీలత, పిఈటి కరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంకు కాంగ్రెస్ నేతల ఘన స్వాగతం

- గూడెప్పాడ్ వద్దా గజమాలతో సన్మానం



నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలకు మంగళవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా స్వాగతం పలికారు. వేలకోట్లతో భరాస ప్రభుత్వంలో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ వద్ద పొంగిపోవడం, ప్రజాధనం కెసిఆర్ ప్రభుత్వం ఎలా దుర్వినియోగం చేశారు ప్రజల వివరించేందుకు మేడిగడ్డ పర్యటనకు బయలుదేరిన నేపథ్యంలో గూడెంపాడు సెంటర్ సమీపంలోని ఎస్ఎస్ఆర్ హోటల్ వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని గజమాలతో సత్కరించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మండల కాంగ్రెస్ నేతలుఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఉప్పుల సుదర్శన్ యూత్ కాంగ్రెస్ నాయకులు తనుగుల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ రైతు ఉద్యమంపై నిర్బంధం హేయం

నవతెలంగాణ-నర్సంపేట

చారిత్రాత్మక ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఛలో ఢిల్లీకి తరలిన వేలాదిమంది రైతులను ముళ్ల కంచెలతో అడ్డుకొని నానా బీభత్సం సష్టించి నియంతత్వంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఓంకార్ భవన్‌లో కేశెట్టి సదానందం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడారు. కేంద్రంలోని మోడీప్రభుత్వం భారత వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి విదేశీ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి మూడు నల్లచట్టాలను రూపొందించిందన్నారు. ఈ క్రమంలో వన్ నేషన్ వన్ మార్కెట్ అంటూ ప్రభుత్వ మార్కెట్లకు పోటీగా ప్రయివేటు మార్కెట్‌కు అనుమతించి రైతుల పంటలను దోచుకుంటుందన్నారు. సన్న, చిన్నకారు రైతులకు భూమిలేకుండా చేసి కూలీలుగా మార్చేందుకు కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలను చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. చలో ఢిల్లీకి తరలిన వేలాది మంది రైతులపై విచక్షణారహితంగా లాఠీచార్జి ముళ్లకంచెలు, భాష్పవాయివులు, మేకులు, కాంక్రీట్ దిమ్మలు, ఇసుక సంచులు భారీకేడ్లను ఏర్పాటుచేసి 144 సెక్షన్ ప్రయోగించి జాతీయ రహదారులను మూసివేసిందని తెలిపారు. ప్రధాని మోడీ నియంతృత్వ వైఖరిని ఎండగట్టేందుకు ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, రైతు సంఘం నాయకులు శివకుమార్, రాజన్న, ప్రభు, యాదగిరి, సురేష్, సదానందం, రమేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ జయప్రదంకై యాజమాన్యాలకు సమ్మె నోటీసు

నవతెలంగాణ-నర్సంపేట

ఈ ఎకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయు, బీఆర్టీయు, ఏఐఎఫ్టీయు(యు), ఏఐటీయుసీ నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వరీ అధ్యక్షతన నిర్వహించిన ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశంతో ఐఎఫ్టీయు(యు) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం, బీఆర్టీయు జిల్లా కాంకర్యదర్శి అనంతగిరి రవి మాట్లాడారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేపట్టి సాధించుకొన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగుకోడ్‌లుగా మార్చేసి హక్కులను కాలరాసిందన్నారు.ప్రభుత్వ రంగసంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతుందని విమర్శించారు.ఈ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఇందుకోసం ఈనెల 15న మోటర్ సైకిల్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, కందికొండ రాజు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు రుద్రారపు పైడయ్య, ఏఐఎఫ్టీయు జిల్లా కార్యదర్శి ఎల్లన్న, ఏఐటీయుసీ హమాలి నాయకులు నాగులు తదితరులు పాల్గొన్నారు.

వరికి బోనస్ బోగస్ అని రుజువైంది

నవతెలంగాణ-నర్సంపేట

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో వరికి బోనస్ రూ.500లు ఇస్తామని చెప్పి తీరా మోసగించిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ధాన్యంపై మద్దతు ధరపై రూ.500లు బోనస్ ఇస్తామని చెప్పిందన్నారు. తీరా మాట మార్చేసి ధరలు పడిపోయినప్పుడే బోనస్ ఇస్తామని ధరణి సభ్యులు కోదండరెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మద్దతు ధర పడిపోతే ప్రభుత్వాలే మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ ద్వారా కొనుగోలు చేసి రైతులకు అండగా నిల్వాలని చట్టమే ఉందని గుర్తు చేశారు. నాటి కేసీఆర్ ప్రభుత్వం కళ్లాల వద్దనే కొనుగోలు చేసి రైతుకు అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ స్టార్ క్యాంపెయిన్ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి తమ మెనిఫెస్టోలో ప్రచారంలో బోనస్ హామీ గుప్పించి మాటమార్చడం రైతులను మోసగించమే అవుందని దుయ్యపట్టారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు.


అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-శాయంపేట

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజ్ పర్యటనను పురస్కరించుకొని విద్యార్థి సంఘాల నాయకులను మంగళవారం ఉదయం 4 గంటలకే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, డివైఎఫ్ఐ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ మంద సురేష్, ఏబీవీపీ స్టేట్ ఈసీమెంబర్ ఆకుతోట భానుప్రసాద్ మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2నెలల కాలంలోనే విద్యార్థి సంఘాల నాయకులకు భయపడి పోలీసులతో అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు.

కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు జరిపించాలి

- ఎంపీ ఎన్నికల్లో లబ్ధికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాటకం
- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి





నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన కేసీఆర్‌పై దర్యాప్తు జరిపించాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ సభలు పెడుతున్నాయని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హనుమకొండ వేయి స్తంభాల దేవాలయ అభివద్ధి పనులను పర్యవేక్షించారు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే.. కాళేశ్వరంపై దర్యాప్తు చేయడానికి సీబీఐ సిద్ధంగా ఉందని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని బీఆర్ఎస్ నాయకులు అక్రమాలు, అవినీతికి పాల్పిన గత సీఎం కేసీఆర్.. సీబీఐ దర్యాప్తుకు ముందుకు రాలేదని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సీబీఐ దర్యాప్తు ఎందుకు కోరడం లేదో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరండ్యామ్‌కు సంబంధించిన నాణ్యత, ప్లానింగ్, డిజైనింగ్, ఎగ్జిక్యూషన్ అక్రమాలను బయటపట్టడానికి విజిలెన్స్ కు సామర్థ్యం ఉండదని బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మేము వివరాలు కోరితే.. మాదగ్గర వివరాలు లేవు అని కొన్నే ఇచ్చింది. డ్యామ్ సేఫ్టీ అథారిటీ దేశవ్యాప్తంగా ప్రాజెక్టుల రక్షణ చూస్తుందని అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 21 మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని వార్తలు రాగానే వెంటనే అక్టోబర్ 22న నేను కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తరం రాశానని మేడిగడ్డ డ్యాం లక్ష కోట్లు ఖర్చు పెట్టి గత ప్రభుత్వం నిర్మించిందని దీనిపై చర్యలు తీసుకోవాలని నేను ఉత్తరం రాస్తే.. ఆ తర్వాతి రోజే.. భారత ప్రభుత్వ జలశక్తి శాఖ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి.. మేడిగడ్డకు పంపిందని అక్టోబర్ 24, 25న ఆ రెండు రోజులు డ్యామ్ సేఫ్టీ అథారిటీ రాష్ట్ర అధికారులను అడిగి వివరాలు సేకరించిందని తెలిపారు.గతేడాది నవంబర్ 1న డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఒక ప్రాథమిక నివేదిక తయారు చేసి రాష్ట్రానికి పంపిందని ప్రాజెక్ట సర్వే ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, ఆపరేషన్ నిర్వహణ అన్నీ లోపభూయిష్టంగా ఉన్నాయని వెల్లడించిందని ప్రమాదకర పరిస్థితిలో డ్యామ్ ఉన్నదని, నీటిని ఖాళీ చేయాలని నిపుణుల కమిటీ సూచించిందని తెలిపారు .ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మేము లేఖలు రాసినా.. ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఉత్తరకుమారు డి మాటలు తప్ప కాంగ్రెస్ చేతలు లేవన్నారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ వివరాలు అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం వివరాలు ఇవ్వడం లేదని మళ్లీ సందర్శనకు వస్తామంటే కూడా రాష్ట్ర సర్కారు అనుమతి ఇవ్వలేదని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష పార్టీ, పాలక పార్టీ కూడబలుక్కోని నాటకాలు ఆడుతున్నాయని మేడిగడ్డ ప్రమాదంలో ఉందని తెలిసినా.. ఈ రెండు నెలల సమయం రాష్ట్ర ప్రభుత్వం వథా చేసిందని విజిలెన్స్ దర్యాప్తు అంటున్న రాష్ట్ర సర్కారు.... విజిలెన్స్ ఏం చేయగలదో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ డ్యామేజీ వ్యవహారాన్ని పొలిటికల్ మైలేజ్ కోసం కాంగ్రెస్ వాడుకుంటున్నదని అసెంబ్లీ బంద్‌పెట్టి.. మేడిగడ్డకు ఎందుకు వెళ్తున్నారో అర్థం కావడం లేదని ఇంతకు ముందే మంత్రులు చూశారు. రేవంత్, రాహుల్ గాంధీ చూశారు.. ఇప్పుడు మళ్లీఎందుకు వెళున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీదీ అలాగే ఉన్నదని ప్రజాసమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి వెళ్లని కేసీఆర్ . నల్గొండ బహిరంగ సభకు వెళ్లడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆంధ్రా రాష్ట్రం పోలీసులను పెట్టి బలవంతంగా నీళ్లు తీసుకుపోతే.. ఏం చేయాలో ఇప్పటి వరకు యాక్షన్ ప్లాన్ ఏంటో రాష్ట్ర ప్రభుత్వం చెప్పలేదని రెండు నెలలైనా ఈ సమస్యను ఎలా పరిష్కరించుకుంటారో చెప్పాలి. మీరు పరిష్కరించుకుంటే.. కేంద్రం జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు.

ఒకరు కష్ణా జలాలపై, మరొకరు కాళేశ్వరంపై రచ్చ చేస్తూ ఎంపీ ఎన్నికల్లో లబ్ధిపొందాలని రెండు పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని ప్రజలను రెచ్చగొట్టి, నరేంద్ర మోదీ పట్ల జనంకు ఉన్న సానుకూల ధోరణిని డైవర్ట్ చేసేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు.

మీరు ఎన్ని డ్రామాలు చేసినా.. దేశానికి ప్రధానిగా మోదీనే ఉండాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని మీ జిమ్మిక్కులు, మోసాలును ప్రజలు నమ్మరాని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసినా.. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినా.. ఆ ఓటు మూసీ నదిలో వేసినట్లేనని అన్నారు.

పేదల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసిన ఉద్యమనేత

- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-పరకాల

కార్మిక, కర్షక, పేద, బడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసిన గొప్ప ఉద్యమనేత కామ్రేడ్ మనోహర్ అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో కామ్రేడ్ మనోహర్ స్తూపం వద్ద మూడవ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, కర్షక, పేద , బడుగు, బలహీన వర్గాల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు. కామ్రేడ్ రౌతు మనోహర్ జీవితకాలం మొత్తాన్ని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకే అంకితం చేసిన గొప్ప మహానుభావులన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉద్యమంలో పనిచేస్తూ తన జీవితాన్నిసాగిస్తూ సమాజ సేవ చేసి విశ్వాస విడిచిన తర్వాత కూడా సమాజ సేవకోసం తన దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అంకితం ఇచ్చిన గొప్ప యోధుడని అన్నారు. నేటి యువత, సమాజ సేవకులు కామ్రేడ్ మనోహర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి తిరుపతి, జిల్లా సిపిఎం సమితి సభ్యులు నిదునూరి రాజమౌళి, నాయకులు పసరకొండ మనోహర్, బొట్ల నరేష్ , రేపాల నరసింహరాములు, చంద్రమౌళి, కుటుంబ సభ్యులు రౌతు రమేష్, శ్రీరామ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కళ్యాణ్, పవన్‌లు పాల్గొన్నారు.

మండపం పనులను పరిశీలించిన మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని కాకతీయుల కాలం నాటి శ్రీ రుద్రేశ్వర స్వామివారి వేయిస్తంభాల గుడి కల్యాణ మండపం పనులు పరిశీలించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి చివరి వారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మండపాన్ని భక్తులకు అంకితం చేస్తామన్నారు. తెలంగాణలో రామప్ప దేవాలయాన్ని రూ.60 కోట్లతో పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నామన్నారు. దేవాలయంలో ధ్వంసమైన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా నిర్మితమవుతోందని వరంగల్ పోర్టుకు నూతన లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రైబల్ సర్క్యూట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో గెస్ట్ హౌస్ లు, బోట్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించామని, ములుగులో సమ్మక్క-సారక్క గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభం చేయనున్నారన్నారు. తాత్కాలికంగా విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి ఈ సంవత్సరం కోర్సులను ప్రారంభిస్తామని వివరించారు. సమ్మక్క-సారక్క జాతరలో ట్రైబల్ కు సంబంధించి స్టాల్స్‌ను ఏర్పాటు చేశాం ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క-సారక్క జాతర కేంద్ర ప్రభుత్వం తరఫున జాతరలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ మంత్రి గుండె విజయరామారావు, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ సౌత్ మండల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. కార్మికులు, కర్షకులు, రైతు కూలీలు, వ్యవసాయ కూలీలు,అన్ని రంగాల కార్మికులు స్వచ్ఛందంగా బంద్‌ను జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించండి, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ డిమాండ్ చేశారు. అదాలత్‌సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో ముఖ్యఅతిథిగా మంద సంపత్ హాజరై మాటాడుతూ గత పది సంవత్సరాలుగా అధికారంలోఉన్న మోదీ కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి కార్మిక, కర్షక,కూలీలకు వ్యతిరేకమైన పరిపాలన అందిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ రంగానికి అప్పగిస్తూ కనీసం కార్మిక వర్గానికి పనికి తగ్గ వేతనం ఇవ్వలేని పరిస్థితులలో పేదలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. ఇంకా పేదలుగా ఆకలి దారిద్ర్యం, విద్య ,వైద్యం, అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలనే ప్రయత్నం చేయలేదని 44 లేబర్ కోడ్స్, రైతు, వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చి 750 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైందని విమర్శించారు. ప్రజల నిత్యావసర, సరుకులు ధరలు పెంచి ప్రజల జీవన విధానంలో అనేక రకాల ఆటంకాలకు గురి చేస్తూ జీవించలేని పరిస్థితులని తీసుకొచ్చిందని ఒకే దేశం, ఒకే పన్ను, జీఎస్టీలతో, మతంతో రాజ్యాంగ వ్యతిరేకమైన విధానాలను అనుసరిస్తూ, మెజారిటీ పార్లమెంట్ సభ్యులు ఉన్నారని ఏలాంటి నిర్ణయాలను, చర్చలు జరపకుండా పార్లమెంట్ సభ్యులసస్పెండ్ చేస్తూ చట్టాలను



ముందుకు తీసుకొస్తుందని అందుకే ప్రజాస్వామ్యా హక్కులను కాపాడాలని ఈ గ్రామీణ బంద్‌లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సిఐటియు జిల్లా నాయకులు బొల్లారం సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నోముల కిషోర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, ఆలకుంట యాకయ్య దేవర సంపత్, జడ రమేష్ , ఎండీ కురాన్, రాజేందర్ , టి ఆర్ వి ఎస్ నాయకులు, శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు తో మహిళా సంఘం, జిల్లా నాయకులూ రాణి, జోష్న, రజియా, శ్రీను, కరుణాకర్, అనిల్ ,గిరిజన సంఘం అధ్యక్షుడు పల్ల కొండ శ్రీకాంత్ , రాజేందర్, ప్రజా సంఘాల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

కంప్యూటర్ విద్యనందించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నతపాఠశాలను ఆయనసందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించేవారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అనేక రకమైన సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, ప్రశాంత్, శశాంక్, కళ్యాణ్ పాల్గొన్నారు.

జేఈఈ మేయిన్స్ ఫలితాలలో వరంగల్ రెసోనెన్స్ విజయ దుందుభి

నవతెలంగాణ-హన్మకొండ



మంగళవారం ప్రకటించిన జేఈఈ మేయిన్స్-2024 సెషన్-1 ఫలితాలలో వరంగల్ రెసోనెన్స్ విద్యాసంస్థలకు చెందిన ఆరుగురు విద్యార్థులు 99 పర్సంటైల్ కంటే ఎక్కువ, 112 మంది విద్యార్థులు 90 పర్సంటైల్‌కు పైగా స్కోర్ సాధించి విజయడంఖా మోగించారని రీజనెన్స్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజి రెడ్డి తెలిపారు. మంగళవారం ఫలితాల అనంతరం హనుమకొండ బాలసముద్రంలోని కళాశాల ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. మంగళవారం ప్రకటించిన ఫలితాలలో సి.హెచ్.ధీరజ్, - 99.96 (240310480488), ఎ.సాయిశ్రీనివాస్ - 99.81 (240310587366), టీవీ.సాయి ప్రణీత్- 99.67 (240310186357), డి. శ్రీ తేజ - 99.41 (240310477945), వి. చంద్రశేఖర్ - 99.31, ఎం. బాలఆదిత్య 99.15 (240310267440) వీరితోపాటు చాలామంది విద్యార్థులు ఎన్.ఐ.టీ లలో సీట్ పొందడానికి కావలసిన పర్సంటైల్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ ఈ విజయం తమ కషితో పాటు తమ ఉపాధ్యాయుల, రెజోనెన్స్ మేనేజ్మెంట్, తల్లిదండ్రుల ప్రోత్సాహం వలనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో రెజోనెన్స్ వరంగల్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి పాల్గొని టాప్ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించి ఘనంగా సత్కరించారు.

బేటి బచావో-బేటి పడావో

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గుంటూరు పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవా రం బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక మంలో మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి లింగ వివక్షత, బాలికల సెక్స్ రేషియో, లింగ సమానత్వం, చైల్డ్‌మ్యారేజ్ చట్టం, పోక్సో చట్టం, స్మార్ట్ ఫోన్, అడ్వాంటేజ్, డిస్ అడ్వాంటేజ్, చైల్డ్ రైట్స్, హెల్ప్ లైన్ నెంబర్లు, 1098, 181, 100, 14567, 155326, 1930 నెంబర్లకు ఫోన్ ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో హెడ్మాస్టర్లు శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవేలబుల్ పాఠశాలలకు దరఖాస్తుల ఆహ్వానం

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎస్సీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించే బెస్ట్ అవైలబుల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కింద జిల్లాలోని 11 ప్రైవేట్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితవిద్యను అందించేందుకు 1వ తరగతి (డే స్కాలర్), 5వ తరగతి (రెసిడెన్షియల్) తరగతులలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశం కల్పించడానికి జిల్లాకు చెందిన ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలల్లో ప్రవేశానికి ప్రభుత్వనిబంధనలు అనుసరించి ఈ నెల 29 లోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తులో ఉన్న ఎస్సీ కులాల అభివృద్ధి అధికారిని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కోర్నెలియస్, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ మున్సిపాలిటీ బడ్జెట్ ఆమోదం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ 2024-25 బడ్జెట్ ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ ప్రసన్నరాణి ప్రవేశపెట్టిన 2024-25 సంబంధించిన సవరించిన 2023-24 బడ్జెట్ ఆదాయం 8037.05 లక్షలకు, 2024-25కుగాను బడ్జెట్ అంచనా ఆదాయం 3424.63 లక్షలకు సవరించిన 2023-24 సంవత్సరం బడ్జెట్ వ్యయం 7967.43 లక్షలు, 2024-25నకు బడ్జెట్ అంచనా వ్యయం 3141.28 లక్షలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, డీఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్దన్, వెన్నం లక్ష్మా రెడ్డి, సూర్నపు సోమయ్య, అజయ్ సారథి, వార్డు కౌన్సిలర్లు మారినేని వెంకన్న, మారినేని శ్రీదేవి, అధికారులు పాల్గొన్నారు.



రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలి

- వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-తొర్రూరు

దేశ రాజధాని ఢిల్లీలో రైతుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న దేశ ప్రధాని మోడీ తన రైతు వ్యతిరేకి స్వభావాన్ని బయట పెట్టుకున్నాడని సీపీఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సీపీఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు ఆరోపించారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ విగ్రహం నుండి కూరగాయల మార్కెట్, అన్నారం రోడ్డు, బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ ర్యాలీకి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంచంపల్లి వీరన్న అధ్యక్షత వహించగా విశ్వేశ్వరరావు, రవి, అశోక్, సాయిలు మాట్లాడుతూ గత రైతు ఉద్యమ సమయంలో దేశ ప్రధాని రైతులకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడానికి నిరసనగా ఢిల్లీకి తరలివస్తున్న రైతులను అడ్డుకోవడం సరికాదన్నారు. లక్షలాదిగా తరలివస్తున్న రైతులను అడ్డుకోవడానికి రోడ్డుమీద గుంతలు తవ్వటం, ఇనుప కంచెలు వేయటం, సిమెంటు నిర్మాణాలు చేపట్టటం దేశ రాజధాని సరిహద్దులు నేడు శత్రు దేశ సరిహద్దుల వలె మార్చారని వారు ఆరోపించారు. రైతు నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ని భర్తరఫ్ చేయాలని, మంత్రి కొడుకును అరెస్టు చేయాలనే తదితర డిమాండ్లపై సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా మంగళవారం తొర్రూరులో రైతు ర్యాలీ నిర్వహించామన్నారు. మోడీ సర్కార్ రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉత్తరాది రాష్ట్రాల రైతులకు కల్పిస్తున్న అవరోధాలను, ఆటంకాలను వెంటనే ఉపసంహరించుకోకపోతే ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చి గతంలో లాగే దేశమంతా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓమ బిక్షపతి,ఎండి యాకూబ్, ఊడుగుల రాములు, ఉడుగుల లింగయ్య, సోమిరెడ్డి, సగ్గం యాకయ్య, చిర్ర యాకయ్య, గణపురం లక్ష్మణ్, దర్గయ్య, సాయి మల్లు, గజ్జి యాకయ్య, వెంకటేశ్వర్లు, తొట్టె హరీష్, మంగళపల్లి మల్లయ్య, ఎల్లయ్య, యాదగిరి, గద్దల వెంకటయ్య, యాకూబ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగ నియామక పత్రాలను అందుకోనున్న అభ్యర్థులు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలను అందజేయనున్న నేపథ్యంలో హైదరాబాద్ పంపేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి ఆయన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు సివిల్, ఏఆర్, ట్రాన్స్ పోర్ట్, ఫైర్, ఎక్సైజ్, తెలంగాణ ప్రత్యేక పోలీస్ విభాగాలతో కలిపి జిల్లా నుంచి (199)మంది ఎంపికయ్యారన్నారు. వారిని (5) ప్రత్యేక బస్సుల ద్వారా హైదరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాస్థాయి ఐదుగురు అధికారులను నియమించి అభ్యర్థులు వెళ్లి, వచ్చేందుకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతక ముందు కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో జరుగుతున్న ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో వినోద్ కుమార్, డీఈవో రాము, డీఎంవో నరేందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి బీ.రవీందర్, ఫైర్, డిఆర్‌డిఓ అడిషనల్, సంబంధిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి నివాసంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బోడ రవి నాయక్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు భూక్య వెంకన్న అధ్యక్షతన మంగళవారం సేవలాల్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సేవలాల్ అధ్యక్షులుగా ధారావత్ మోహన్, ఉపాధ్యక్షులుగా బానోతు రవి నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవికుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సబ్బండ కులాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిలు నగేష్ గౌడ్, కిరణ్, నాయకులు ఆదం, వెంకటరమణ, శ్రీను, యాకన్న, మండల సోషల్ మీడియా ఇన్చార్జి యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

చింతగట్టు జాతర పనులు పూర్తి చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

శ్రీ చింతగట్టు సమ్మక్క సారలమ్మ (ఇప్పగూడెం రంగరాయిగూడెం, కోమటిగూడెం, అక్కపెళ్లిగూడెం) గ్రామాల పరిధిలోని మినీ మేడారం జాతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసే సౌకర్యాల జాతర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రెండేళ్లకోసారి జరిగే మహా మినీ మేడారం చింతగట్టు జాతర సమీపిస్తున్న తరుణంలో జరగాల్సిన పనులు ఇంకా నత్త నడుకన సాగుతున్నాయన్నారు. ఈ జాతరకు సుమారుగా 3నుంచి 4లక్షల మంది భక్తులు వస్తారని, వారికి తగు మౌళిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని కోరారు. జాతర స్థలానికి వచ్చే రోడ్లు గుంతల మయంగా ఉన్నాయని, మొరం నింపి సమస్యను పరిష్కరించాలని, పరిశుభ్రత కోసం సిబ్బందిని కేటాయించాలన్నారు. గత జాతరలో కూడా భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ జాతరలో అలా జరగకుండా పకడ్బందీగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య ఇప్పగూడెం గ్రామకార్యదర్శి గట్ల మల్లారెడ్డి, రంగరాయిగూడెం గ్రామ కార్యదర్శి మంద ఇలిషన్, కోమటిగూడెం గ్రామ కార్యదర్శి ఈదునూరి యాకయ్య, మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు, కుర్ర ఉప్పలయ్య, పొలసు పరమేష్, నాయకులు మారబోయిన మల్లయ్య మునిగే నర్సింహులు, పొగాకు యాదగిరి, పిట్టల నాగేష్, వంగపండ్ల సోమయ్య, తొడెంగల ఐలయ్య, సట్ల రాజు, పిట్టల శ్రీనివాస్, గొడిశాల వెంకటేష్, పొలసు కిష్టయ్య, రామగోని సతీష్, తదితరులు పాల్గొన్నారు.



16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి
- వ్యాకాసా జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం
- సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్







నవతెలంగాణ-జనగామ

ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సీపీఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. దేశంలో ఉన్న రైతు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ కార్మికుల, వివిధ రంగాల కార్మికుల హక్కులు, సంక్షేమం తదితర సమస్యల సాధన కోసం దేశ వ్యాప్తంగా సంపూర్ణంగా జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న హమాలీ, అంగనవాడి, ఆశా వర్కర్లు, మిడ్డే మిల్స్ వర్కర్లు ఇలా అనేక రంగాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీలు ఇతర రంగాలలో పనిచేస్తున్న వారందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మె విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రజలపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఇ.అహల్య, ఆర్.సోమన్న,జిల్లాకమిటీ సభ్యులు బి.గోపి, జె.ప్రకాష్, ఎస్.విజేందర్, బి.నరేందర్,పి.నాగరాజు, సిహెచ్.సోమన్న, ఎం.రమేష్, బి.వెంకటేష్, కె.యాకన్న, మండల కార్యదర్శులు జి.మహేందర్, ఎం.సారయ్య, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షిక వ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యమై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ పిలుపు నిచ్చారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో దేశవ్యాప్త గ్రామీణ బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారం కొచ్చేముందు ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, స్విస్ బ్యాంకులలో దాగి ఉన్న నల్లధనాన్ని బయటకు తీసి పేద ప్రజల ఖాతాలో 15 లక్షల రూపాయల వేస్తామని అబద్ధపు మాటలు చెప్పారన్నారు. హామీ ఇచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ బోర్డులను నిర్వీర్యం చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి కార్పొరేట్ రంగానికి కొమ్ము కాస్తుందన్నారు. దేశంలో వ్యవసాయ రంగం నిర్వీర్యమై అనేక మంది రైతులు వ్యవసారంగానికి దూరమవుతున్నారని, అప్పుల పాలై రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కేరళ తరహాలో రుణ విమోచన చట్టాన్ని తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజలను, కార్మికులు, కర్షకులను లక్ష్యంగా మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, కుట్రలను తిప్పి కొట్టడం కోసం దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులుఅన్నబోయిన రాజు, జిల్లా కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్, మల్లేశ్ రాజ్, మునీర్, చీర శ్రీను, విజయ్, మల్లయ్య పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామంలో దేశవ్యాప్త సమ్మె కరపత్రం ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం సోమసత్యం మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, ప్రజలకు అవసరమైనటువంటి నిత్యవసర సరుకుల ధరలు పెంచి ఇబ్బందుల గురిచేస్తుందని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఒగ్గుల లక్ష్మణ్ సోమసాయి, ఏం. అశోక్, డి.అశోక్, కే.మహేందర్, ఎం.రజిత, ఎం.ప్రశాంత్, సిహెచ్.యాదమ్మ, పి.అనిల్, ఏ.సోమయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని సీఐటీయూ మండల కన్వీనర్ పొదల నాగరాజు అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో దేశ వ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భూక్య హరికిషన్, ముల్కపల్లి క్రిష్ణ, బండమీది నాగరాజు, యాకుబూ, గాదె రాజు, సీకేందర్, సుధాకర్, సురేష్, వేణు, రాజు, రావి పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు కేసముద్రం పట్టణ కార్యదర్శి బండి రాజు అధ్యక్షతన ఈనెల 16న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ పోస్టర్‌ను స్థానిక మార్కెట్ యార్డులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మిట్ట గడపల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ శ్రామిక ప్రజలపై స్వదేశీ, విదేశీ బడా పెట్టుబడిదారులు, ఫాసిస్టు శక్తుల దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం.. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని ఈనెల 16న జరుగు సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండలాధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు, బండి రాజు, సిట్ల సంజీవ, గుండెల సురేష్, యాకయ్య, కాసు సూరయ్య, పేర్నాకి శ్రీను, జాటోత్ మంజుల, శోభ, విజయ, హేమి, రజిత, రుక్కమ్మ, అందేనీల నీల, సుమతి, సోనా, కమల, తార, రాధిక, ప్రమీల, సరూప, లలిత, పార్వతి, రంగమ్మ, వసంత, కవిత, చిట్టి పాల్గొన్నారు

సమ్మెను విజయవంతం చేయాలి : ఏఐటీయూసీ నేత ఎండి రషీద్ పిలుపు

మరిపెడ : ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి రషీద్ పిలుపు నిచ్చారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానికఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కార్మిక సంఘాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. నరేంద్ర మోడీ తీసుకున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో పాల్గొని నిరసన తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, ఎఫ్‌సిఐ గోదాం హమాలీ కార్మికులు, వెంకన్న, తిరుపతి, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మె గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని ఆర్టీసీ బస్టాండ్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న మాట్లాడుతూ శ్రామిక ప్రజలపైన స్వదేశీ విదేశీ బడా పెట్టుబడుదారులు ప్యాసిస్టు శక్తుల దాడులకు వ్యతిరేకంగా పోరాటాలను జయప్రదం చేయాల కోరారు. హమాలీ కార్మికులు సమ్మె విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గాడిపల్లి శ్యాం, వెంకన్న, రాము, లింగన్న, యాకయ్య, రాజు, కుమారు వెంకటేశు, రవీందర్, పాపయ్య పాల్గొన్నారు.

సమ్మె జయప్రదమే శ్రామికుల కర్తవ్యం : సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

బయ్యారం : మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ జరిగే దేశవ్యాప్త చారిత్రాత్మక సమ్మెను జయప్రదం చేయడం శ్రామికుల కర్తవ్యమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి యాజమాన్యాల దోపిడీకి చట్టబద్ధ అవకాశాన్ని కల్పించారని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే కార్మిక సమ్మె, బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, వెన్ను మోహన్, రాము, అప్పయ్య శ్రీను, సుభద్ర, మంగమ్మ పాల్గొన్నారు. బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బల్లెం ఆనందరావు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కొత్తపేటలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడారి విజయ, బిక్షం, కమలమ్మ, రాములు, మరియమ్మ పాల్గొన్నారు. బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త కార్మికుల సమ్మె, భారత్ బంద్ నిర్వహించాలని ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో పేత్తాలగడ్డ గ్రామంలో మంగళవారం వినూత్నంగా గేదెలతో ర్యాలీ, ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, ఏఐ కేఎంఎస్ మండల కార్యదర్శి తోకల వెంకన్న, రామచంద్రుల మురళి, నందగిరి సత్యం, ఉప్పలయ్య, వెంకన్న, చంద్రు పాల్గొన్నారు.







ఛలో నల్గొండకు బయలు దేరిన టీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-తొర్రూరు

టిఆర్ఎస్ పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎండ కట్టాలని జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పార్టీ మండలాధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. తెలంగాణ నదీజలాలపైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ మంగళవారం నల్లగొండలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు టిఆర్ఎస్ శ్రేణులు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు సీతారాములు, ప్రధాన కార్యదర్శి ప్రమోద్, నాయకులు లేగల వెంకట్‌రెడ్డి, కాలు నాయక్, వెంకటరమణ, కుమార్, బిక్షపతి, మురళి, రమేష్, విశ్వకాంత్ తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘనపురం : మండలానికి సంబంధించిన 21 గ్రామాల నుండి 500 మంది బీఆర్ఎస్ శ్రేణులు ఛలో నల్గొండ సభకు తరలివెళ్లగా మంగళవారం స్థానిక జెడ్పీటీసీ, భారాస రాష్ట్ర యువ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి జెండా ఊపి వాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, వైస్ ఎంపీపీ కొండబోయిన రాజు, మాజీ సర్పంచ్ దుసరి గణపతి, అంతగల్ల రామచందర్, పాక్స్ డైరెక్టర్ వేముల కృష్ణా రెడ్డి, బూడిద రాజయ్య, పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

సాఫీగా మండల సర్వసభ్య సమావేశం : ఎంపీపీ

- రైతులకు నష్టపరిహారం అందించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం సాఫీగా సాగిందని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు తెలిపారు. సర్వసభ్య సమావేశాన్ని జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా వస్త్రం తండా గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు జయ ఇటీవల మృతి చెందగా మౌనం పాటించారు. ఈ సమావేశంలో ఆలేరు నర్సిల్లగూడెం గ్రామాల మీదుగా నేషనల్ హైవే రోడ్డు పనుల క్రింద ఆయా గ్రామాల రైతుల భూములు కోల్పోయిన వారికి గతంలో కొంత మంది ఒక ఎకరాకి 11 లక్షల విలువ కట్టించారని, అదే రోడ్డు పక్క జిల్లాలో 25 నుంచి 30 లక్షల రూపాయల ధరతో కట్టించారని ఈ ప్రాంత రైతులకు పక్క జిల్లాల రైతులకు చెల్లించిన ధర చెల్లించకపోవడంతో అక్కడి రైతులు నష్టపోయారని ఆ గ్రామ ఎంపీటీసీ వేశాల కృష్ణయ్య తెలిపారు. ఒక ఎకరాకి 30 లక్షల ధర లెక్క వెంబడి ఇక్కడ రైతులకు కట్టివ్వాలని సర్వసభ్య సమావేశంలో డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ అంగన్వాడి కేంద్రాల్లో ఏదైనా కార్యక్రమం



జరిగినప్పుడు ఎంపీటీసీలను పిలవాలని ఎంపీటీసీలు కోరారు. ముప్పారం, ఆలేరు, రాజుల కొత్తపల్లి గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీటీసీ కదిర జగన్ గోవర్ధన్ రెడ్డి కోరారు. అదేవిధంగా రాత్రంతాండా, ఆవులేక తండా మీదుగా కేసముద్రం వెళ్లే బస్సును ఈ తండాల మీదుగా నడిపించాలని ఆర్టీసీ అధికారులను కోరుతూ గ్రామ ఎంపిటిసి మదన్ లాల్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, తాసిల్దార్ కోడి చింతల రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు వేదికైనా మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు గైర్హాజరయ్యారు. పలువురు ఆలస్యంగా హాజరయ్యారు. ఎంపీటీసీలు సమావేశంపై ఆసక్తి చూపకపోగా కేవలం సంతకాలకే పరిమితమయ్యారు. వివిధ శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. ఈ సమస్యలపై స్థానిక జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ అధికారులపై విరుచుకుపడ్డారు, ఐసిడిఎస్ అధికారులు భేటీ బచావో బేటి పడావో కేంద్ర నిధులు రా



ష్ట్రానికి వచ్చిన మహబూబాబాద్ జిల్లాకు వచ్చిన నిధులు ఏమి చేశారని ప్రశ్నించారు. అలాగే అధికారులు పశుగ్రాసం ప్రజాసమస్యలపై చర్చించేందుకు కూడా సమావేశాలకు రాకపోవడం ఏమిటోనని హాజరైన తోటి ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించుకున్నారు. మండల సర్వసభ్య సమావేశంపై ప్రజాప్రతినిధులకు అధికారులు సకాలంలో సమాచారం అందించలేదని, వారంలో తిరిగి సర్వసభ్య సమావేశం నిర్వహించాలని వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో జరిగిన పనులపై సమీక్ష నిర్వహించి సమావేశాన్ని ముగించారు. హాజరు కాని అధికారులపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని సూపరింటెండెంట్ గోపాలరావు తెలిపారు. జెడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఎంపీపీ అంజయ్య మాట్లాడారు. సర్పంచుల పదవీకాలం ముగిసినందున ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పారిశుద్ధ్యం త్రాగునీరు వీధి దీపాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరసయ్య, సిడిపిఓ హైమావతి, ఎంపీటీసీలు దొనుక ఉప్పలయ్య, ముద్దం విక్రం రెడ్డి, ధర్మారపు కిరణ్,పల్లె దేవమ్మ, కోఆప్షన్ సభ్యుడుఅంకూస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తుల అరెస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి



భూ తగాదాలతో వ్యక్తిపై దాడి చేసి హత్య చేసేందుకు యత్నించిన వ్యక్తులను అరెస్టు చేశామని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పాలకుర్తి సర్కిల్ కార్యాలయంలో పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్నకుమార్‌తో కలిసి నిందితులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన గుట్టి బిక్షపతిపై అదే గ్రామానికి చెందిన మజ్జిగ యాదగిరి, మజ్జిగ వీరస్వామి లు గొడ్డలితో ఈనెల 12న దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. వీరి మధ్య గత కొంతకాలంగా భూతగాదా ఉండడంతో బిక్షపతిని హత్య చేస్తేనే భూ సమస్య పరిష్కారం అవుతుందని కక్షగట్టి హత్య చేసేందుకు యత్నించారని తెలిపారు. బిక్షపతి మేనల్లుడు జోగు సాయి కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి హత్య చేసేందుకు పాల్పడిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితులను అరెస్టు చేసేందుకు కృషి చేసిన పాలకుర్తి ఎస్సై సాయి ప్రసన్న కమార్‌తో పాటు పోలీస్ కానిస్టేబుల్లు రాజేందర్, నరేష్‌లను అభినందించారు.



కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని బసిరెడ్డిపల్లి, కొడవటూర్, కేసిరెడ్డిపల్లి, బోనకొల్లూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బసిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షునిగా కనకయ్య, కొడవటూర్ గ్రామాధ్యక్షునిగా మల్లం శ్రీనివాస్, కేసిరెడ్డిపల్లి రమేష్, బోనకులూరు దాసులను మండల సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల అధ్యక్షులు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామాల కార్యకర్తలకు, అలాగే సమన్వయ కమిటీ సభ్యులకు ముఖ్యంగా డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యకర్తలు మహిపాల్ రెడ్డి, గంగం బుచ్చిరెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

వీవర్స్ కాలనీలో కొమ్మూరి పూజలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు మార్కండేయ జయంతి ఉత్సవాలలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మంగళవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అందరూ సుఖసంతో షాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్, వంగాల మల్లారెడ్డి,మేడ శ్రీనివాస్, ఆలేటి సిద్ధిరాములు, శ్రీరామ్ శ్రీనివాస్, వంగ యుగేందర్, బొంతపల్లి చిన్న, కె.సమత, వెంకటేష్ బిట్ల చిన్న, పాశికాంత్ వెంకటేష్,కొండా కిరణ్, కిషోర్, కొండా శ్రీనివాస్, కె.రాజు,వై వెంకటేష్, బి.సత్తి, రాచ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓ హామీతో జీపీకి ట్రాక్టర్ అప్పగింత



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతూండ్ల గ్రామ మాజీ సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య తాము పదవిలో ఉన్నప్పుడు గ్రామాభివద్ధి కోసం రూ.2.31 లక్షల అభివద్ధి పనులు చేపట్టి సంబంధించి అధికారులతో రికార్డులు, చెక్ మేకర్ చేయించారు. ఈ నేపథ్యంలో 2023-2024 ఆర్థిక సంఘం నుంచి బిల్లులు చేయాలని ఎంపీఓ చుట్టూ నెలల తరబడి ప్రదక్షణలు చేసినా పట్టించుకోకపోవడంతో సోమవారం గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను మాజీ సర్పంచ్ ఇంటికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. దీనికి మంగళవారం ఎంపీఓ విక్రమ్ స్పందించారు. డిజిటల్ సిగ్నిచర్ (డీఎస్‌కే)కి మార్పే ప్రక్రియ పూర్తి కాగానే రెండు, మూడు రోజుల్లో పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడం, దీనికి తోడు గ్రామపంచాయితీ పనులకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ట్రాక్టర్‌ను అప్పగించినట్టు మాజీ సర్పంచ్ తెలిపారు.



సీఎంకు మహదేవ్‌పూర్ పోలీసుల గౌరవ వందనం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపురం మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్‌ని తనిఖీ చేయడానికి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల బందం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం, మంతి శ్రీధర్‌బాబు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.



ఏబీవైఎస్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని బొమ్మాపూర్ గ్రామ అఖిల భారత యాదవ సంఘం (ఏబీవైఎస్) నూతన కమిటీని సోమవారం రాత్రి యాదవ సంఘం అడ్ హక్ కమిటీ నాయకులు పరుషబోయిన లచ్చయ్య యాదవ్, కాటవేన రాజయ్య, కాట్రేవుల లచ్చయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సల్లా శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యక్షులుగా రాజం శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా తొట్ల సమ్మయ్య, సహాయ కార్యదర్శిగా సల్లా పెద్ద ఓదెలు, కోశాధికారిగా తొట్ల శ్రీశైలం, కార్యవర్గ సభ్యులుగా సల్లా చిన్న ఓదెలు, సిద్ది శంకరయ్య, మహేష్, సల్లా రాజయ్య కళ్యాణ్, సిద్ధి, అజిత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సల్లా శ్రీకాంత్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి పని చేస్తూ యాదవుల అభివద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించి సభ్యుల ఆలోచన మేరకు నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కల రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మీసేవ కేంద్రం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లిని అనుసంధానం చేసుకొని కొత్తగా మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తహసీల్దార్ మురళీధర్‌రావుకు ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నాయకులు మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గణపురం డీస్పీ బాధ్యులు కోగిల జితేందర్, కుర్రి స్వామి మాట్లాడుతూ రెండు రెవెన్యూ గ్రామాలు మైలారం, కర్కపల్లి ఉండగా వాటి కింద గాంధీనగర్, లక్ష్మారెడ్డిపల్లి ఉన్నాయని ఈ గ్రామాలలో సుమారుగా 8వేల జనాభా జీవనం కొనసాగిస్తున్నారు.ప్రజలు విద్యార్థుల కోరిక మేరకు రెవెన్యూ గ్రామాలైన మైలారం, కర్కపల్లి మీసేవ కేంద్రంను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా బాధ్యులు పొనగంటి సతీష్, మార్క వినయ్‌గౌడ్ పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి చేయూత

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో పురాతన హనుమాన్ విగ్రహం గుడి నిర్మాణ కార్యక్రమానికి అదే గ్రామంలోని పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు బిల్లా రఘునాథ్‌రెడ్డి చేయూతనందించారు. దీంతో ఉపాధ్యాయుడిని గ్రామస్తులు అభినందిచారు.కార్యక్రమంలో బెతి రవీందర్, నర్సింగరావు, ఆకుల దామోదర్, రాజకుమార్, సంపత్, దూలం శంకర్, గాజ రమేష్, గండు శ్రీనివాస్, తిప్పని విష్ణు, సింగం రాజవీరు, కడారి కిరణ్, ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ పాల్గొన్నారు.

పోలీసుల వలయంలో మేడిగడ్డ

అడుగడుగునా ఆంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ ప్రాజెక్టును తనిఖీ చేయడానికి వచ్చిన సందర్భంగా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీ చుట్టుపక్కల గ్రామాలు పోలీసుల వలయంలో ఉన్నాయి. భారీ ఎత్తున పోలీసుల బందోబస్తు నిర్వహించడంతో మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతం కావడంతో పోలీసులు భారీగా మోహరించారు. ముఖ్యంగా మావోయిస్టు ప్రాంతం కావడంతో భారీ ఎత్తున పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించారు. అటవీ ప్రాంతంలోకి కూడా భారీ ఎత్తున బలగాలని తరలించారు.



మేడిగడ్డపై సీబీఐ ఎంక్వైరీ చేయించాలి

ఆ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్నేని ధర్మారావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మేడిగడ్డపై సీబీఐ ఎంక్వైరీ చేయించాలని, కేంద్రంలో మళ్ళీ బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని మాజీ ఎమ్మెల్యే బీజేపీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ ధర్మారావు అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీకార్యాలయంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఏడు నూతల నిషిధర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కింద 5లక్షల నుండి 10లక్షల వరకు పెంచిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష హెూదాను నిర్వహిస్తుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మేడిగడ్డపై సీబీఐ ఎంక్వైరీ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య కన్నం యుగదీశ్వర్, జన్నే మొగిలి, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం టూర్ సక్సెస్

- రేవంత్‌రెడ్డితో పాటు మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- బ్లాక్ 7కింద పగుళ్లు పరిశీలన
- నిట్ట నిలువునా చీలిన ఫిల్లర్లు,
- ముక్కలైన కాంక్రీట్ నిర్మాణాలు
- బయటికి వచ్చిన పిల్లర్ రాడ్లు
- 18,19, 20 పిల్లర్లకు భారీగా పగుళ్లు





నవతెలంగాణ-భూపాలపల్లి

సీఎం మేడిగడ్డ టూర్ సక్సెస్ అయింది. రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల బందం మంగళవారం హైదరాబాద్ నుండి రోడ్డు మార్గాన మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు సాయంత్రం 4గంటలకు చేరుకున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ పైన 2021 పియర్స్ పై భాగాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు.తర్వాత బ్యారేజీ కింది భాగం గోదావరి నదిలోకి వెళ్లి బ్యారేజ్‌లో నిర్మించిన 20,21పగుళ్లు బారిన పడిన పియర్స్‌ను సీఎం పరిశీలించారు. కాపర్ డ్యాం కుడివైపుకు చేరుకొని బ్యారేజ్‌లో కంగిపోయిన కింది భాగాన్ని, కుంగి పోయిన ఫిల్లర్లును పరిశీలించారు. వివరాలను నీటిపారుదల శాఖ అధికారులు సీఎంకు వివరించారు. బ్లాక్ 7లోని 18,19,20 నంబర్ పిల్లర్లకు భారీగా పగుళ్లు రావడం, పిల్లర్ రాడ్లుకు కూడా బయటికి రావడం నిర్మాణ లోపమేనన్నారు. కేసీఆర్ సర్కారు పని పూర్తి కాకున్నా వర్క్ కంప్లీషన్ సర్టిఫికేట్ ఇచ్చి బిల్లులు చెల్లించిందని అన్నారు.అనంతరం భారీ నీటిపారుదల శాఖ మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బుర్ర కరిగించి, లక్ష కోట్ల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టుకు కొత్తగా ఒక్క ఎకరాకు

ఆయకట్టు కూడా రాలేదని చెప్పారు. ఇప్పుడు కూలిపోతున్నదని వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలందరికీ వాస్తవాలు తెలియాలనే ఈ టూర్ ఏర్పాటు చేశామని చెప్పారు. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం మేడి పండు చందంగా ఉందని, అలా కాగానే కేసీఆర్ గప్ చుప్ అయ్యారని మండిపడ్డారు. అనంతరం ఏర్పాటు చేసిన పవర్ ప్రజెంటేషన్‌లో అధికారులతో ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కూనమనేని సాంబశివరావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి , జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు వ్యవసాయ శాఖ అధికారి ఎం విజయభాస్కర్ ఎస్సిడిఓ సునీత, బి సి డి వో శైలజ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ అధికారి అవినాష్‌లతో పాటు ఆయా శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ సద్వినియగం చేసుకోవాలి

సింగరేణి జీఎం శ్రీనివాసరావు



నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఏరియాలో కంపెనీ ఉత్పత్తి, వ్యయం, మిషినరీల పనితీరు, కంపెనీ భవిష్యత్, ప్రణాళికలు, సంక్షేమం, ఉత్పత్తి లక్ష్యాలను సాధించే కార్యాచరణ తదితర అంశాలను తెలియజేసేందుకు యాజ మాన్యం మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు సింగరేణి జీఎం శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఏరియాలోని కేటీకే 8ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ ఏర్పాటు కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ బల్లారి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. భూపాలపల్లి ఏరియాలోని ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీల పనితీరు, ఉత్పత్తి వ్యయం లాంటి విషయాలను తెలియజేయనున్నట్టు వివిధ గనులు, విభాగాల నుంచి ఎంపికైన మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యులకు, ఏరియాలోని గదుల ప్రాజెక్ట్ అధికారులకు తెలిపారు. ఈ వివరాలను తమ తమ గనులు, విభాగాలలో పని చేసే ప్రతి ఉద్యోగికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఐడీఈ జ్యోతి, ఎస్ కవీంద్ర, డీజీఎం రామకష్ణ, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, సీఆర్‌బీ ప్రసాద్-కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టు రాంబాబు, శ్రీనివాస్ అపరేషన్ మేనేజర్లు శ్రీనివాస్, ఈఈ ఆఫీసర్లు వసంత్, రమేశ్, గణేశ్, ఫైనాన్స్ ఆఫీసర్, సెఫ్టీ ఆఫీసర్, కుమారస్వామి, గని సంక్షేమ అధికారి సాయికష్ణ కుమార్, గుర్తింపు సంఘం నాయకులు విజయేందర్, కష్ణ, రాజేశ్, హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రం నుండి కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టల పరిశీలనకు వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బందానికి మంగళవారం రేగొండ మండల కాంగ్రెస్ కార్యకర్తలు పోలీస్‌స్టేషన్ సమీపంలో పూల వర్షాలు కురిపించి ఘన స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు గుటోజు కిష్టయ్య, కట్టంగూరి మనోహర్‌రెడ్డి, మేకల బిక్షపతి, కొలేపాక సాంబయ్య, క్యాతం సదయ్య, నాంసాని రాంబాబు, పట్టెం శంకర్, బోయిని వినోద్, బండారి దేవేందర్, సదానందం, రవీందర్, చంద్రమౌళి, ఉపేందర్, సూర మహేందర్, సూర సుధాకర్, వేణు పాల్గొన్నారు.

16న సమ్మెను విజయవంతం చేయాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాలు సీఐటీయూ, డీవైఎఫ్ఐ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, అఖిలభారత మహిళా సమైక్య, ఎస్‌పీఆర్డీ, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఉదయం 5:30 గంటలకు ప్రభాతభేరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయి లు మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాడని ఆరోపించారు. కార్మిక చట్టాల సవరణ చేసి పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలను మారుస్తున్నారని విమర్శించారు. కనీస వేతనాల చట్టాలను అమలు చేయడం లేదన్నాని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వీ,రాజయ్య, గడప శేఖర్,సారయ్య, కొమరమ్మ,శ్రీదేవి,ప్రభాకర్,శంకర్ పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్ : ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల గ్రామీణ భారత్ బంద్ ను కార్మిక, కర్షకులంతా పాల్గొని విజయ వంతం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేట రాజయ్య పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓ సి-త్రీ గనిలో కార్మికులకు సమ్మె కరపత్రాలు పంచుతూ సమ్మె గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు ఏసుబాబు, క్రాంతి కిరణ్, రాములు, ఐలయ్య పాల్గొన్నారు.

చిట్యాల: కాంట్రాక్ట్ ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సమ్మెలో పాల్గొని విజయ వంతం చేయాలని యూనియన్ నాయ కులు కట్కూరి నరేందర్ అన్నారు. మంగళవారం ఈ నెల 16న జరిగే సమ్మెకు అనుమతి ఇవ్వాలని వైద్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులతో కలిసి చిట్యాల సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీడి తిరుపతికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అంకం కిషోర్, బిట్ల రమణ, సిబ్బంది గురుకుంట్ల కిరణ్, రాజేష్, పుల్ల సతీష్, పాల శంకర్, ఆరెపల్లి శశి పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఎల్టా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ





నవతెలంగాణ-గణపురం

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో స్పెల్ విజార్డ్ డ్రామా పోటీలను మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలకు చెందిన 8,9తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు స్పెల్ విజార్డ్ నుంచి తాడిచర్ల ఉన్నత పాఠశాల, కాటారం కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, డ్రామా నుంచి ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు, కాటారం కస్తూర్బా పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచాగా ఫిబ్రవరి 29న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు భూపాలపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిప్రసన్న బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎల్టా జిల్లా అధ్యక్షులు బాలశౌ రెడ్డి మాట్లాడుతూ ఎల్టా నిర్వహించే ఈ పోటీలు విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి, భవిష్యత్తులో వ్రాయబోయే పోటీ పరీక్షలకు చాలా ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి గిరిధర్, కోశాధికారి గోసుకుల వీరన్న, ఇంగ్లీష్ భాషోపాధ్యాయులు నవనీత్ కుమార్, రమేష్, నరేందర్, నీలిమా, వసంత, ప్రసన్ కుమార్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : జిల్లా స్థాయి ఇంగ్లీషు డ్రామా పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ బాలికల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచి రెండోస్థానంలో నిలిచారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సత్యం, ఉపాధ్యాయులు బొల్లం సతీష్ అభినందించారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అక్రమ అరెస్టులతో తాము చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బందం జిల్లాలోని మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో బంధుసాయిలును ఉదయం జిల్లా కేంద్రంలోని కారలు మార్క్స్ కాలనీ లోని తన ఇంటి నుండి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సీఎం టూర్ ముగిసిన అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటివరకు తమ పార్టీ ఎలాంటి ఆరోపణలు చేయలేదని అయినా కూడా అత్యుత్సాహానికి పోయి అరెస్టు చేయడం సరికాదన్నారు.

బంద్ సాయిలు అరెస్టు సరికాదు..

ప్రజా ఉద్యమకారుడు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలును అరెస్టు చేయడం సరికాదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొలం రాజేందర్ అన్నారు. పలిమెల మండలంలోని బోదయిగూడెంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సూదుల శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ది పోచయ్య, పెద్ది బాపు,కాపుల.సంతోష్,కోవ్వూరి,లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

సాయిలు అరెస్టు అప్రజాస్వామికం

బందు సాయిలు అరెస్టు ప్రజాస్వామికమని సీపీఐ(ఎం)కాటారం మండల కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసు, మునిందర్, తదితరులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు పొలం రాజేందర్ అన్నారు. మంగళవారం పలిమేల మండలంలోని బోదయిగూడెంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సూదుల శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పెద్ది పోచయ్య, పెద్ది బాపు, కాపుల సంతోష్, కొవ్వూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

గణపురం : సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యే ల మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శన సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్ నీ సోమవారం అర్ధరాత్రి అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన అని చెపుతూ ముందస్తు అరెస్ట్‌లు చేయడం ఏమిటి పశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేసే నాయకులను అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు.

చిట్యాల : సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డ పర్యటన సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులను ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని టీఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు జన్నె యుగంధర్, బీజేవైఎం జిల్లా నాయకులు గొర్రె సతీష్ కుమార్‌లు అన్నారు. మంగళవారం ఉదయం ఐదు గంటలకే విద్యార్థి యువజన సంఘాల నాయకులను అక్రమ అరెస్టులు చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల పరిపాలన కాలంలోనే ప్రశ్నించుకోవాలనుకునే వారిని అణిచివేతకు గురి చేస్తుందని విమర్శించారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ములుగు
21 నుంచి 24 వరకు
మేడారం మహాజాతర

బుధవారం | ఫిబ్రవరి 14, 2024 | www.navatelangana.com





నేడు మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

- హాజరుకానున్న దేవదాయశాఖ పంచాయతీరాజ్ శాఖ మంత్రులు



నవతెలంగాణ- తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం మహా జాతర మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం నేడు నిర్వహించినట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, కాబోయే మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ లు అన్నారు. ముఖ్య అతిథులుగా దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క హాజరు కానట్లు తెలిపారు. ప్రముఖులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులు, ఆదివాసి సంఘాలు హాజరై ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాబోయే చైర్మన్ 14 మంది ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతరకు వచ్చే సందర్శకులకు సకల సౌకర్యాలు కల్పించాలి

- ప్రమాద ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి : మంత్రి దనసరి సీతక్క







నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం జాతరకు వచ్చే సందర్శకులకు సకల సౌకర్యాలు కల్పించాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అధికారులను ఆదేశించారు. మంగళవారం గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డాక్టర్ ఎ శరత్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్‌తో కలిసి మేడారం హరిత హెూటల్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ... మేడారం జాతరకు వివిధ సుదూర ప్రాంతాల నుండి వచ్చే సందర్శకులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రమాద స్థలాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుధ్యం, తాగునీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్టాళ్ళ వద్ద డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు ప్రపంచానికి తెలిసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, ఫ్లడ్ లైట్లు, తాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు. క్షౌరశాలలో క్షురకులు అధిక మొత్తం వసూలు చేయకుండా ఒకే మొత్తంను నిర్ణయించాలన్నారు. పారిశుధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. వన దేవతలను దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డాక్టర్ ఎ శరత్ మాట్లాడుతూ మేడారం జాతరలో జంపన్న వాగు, చిలకల గుట్ట, అమ్మవార్ల గద్దెల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాతర విధులు నిర్వర్తించే సిబ్బంది ఎవరికి కేటాయించిన స్థానాలలో మాత్రమే విధులు నిర్వహించేలా సెక్టోరల్, జోనల్ అధికారులు చూడాలని అన్నారు. ప్రభుత్వం రూ.105కోట్లు కేటాయించిందని తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలిస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జాతర ప్రతిష్ట గిరిజన సాంప్రదాయాలకు భంగం కలగకుండా జాతర నిర్వహించడానికి ప్రతి ఒక్క అధికారి సహకరించాలని అన్నారు. జాతరలో విధులు నిర్వర్తించే కార్మికులకు విధులు నిర్వహించే చోటే వసతి భోజన సదుపాయం కల్పించాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ జాతరలో సంబంధిత శాఖల ప్రోటోకాల్ అధికారులను ఏర్పాటు చేసే విధంగా చూడాలని జిల్లా ఎస్పీని కోరారు. జాతర పరిసర గ్రామాల్లోని మూగజీవాలకు ఎలాంటి హాని కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. చుట్టుపక్కల గ్రామాలలోని పశువులకు వ్యాధులు రాకుండా వ్యాక్సినేషన్ పూర్తి చేయడం జరిగిందని వాటికోసం ప్రత్యేకంగా ఆరు క్యాంపులు ఏర్పాటు చేశామని అన్నారు. జంపన్నవాగు లోతట్టు ప్రాంతాలలో ప్రాణ నష్టం జరగకుండా ఉండటానికి గజ ఈతగాలను ఏర్పాటు చేశామని అన్నారు. వనదేవతల దర్శనం కోసం క్యూ లైన్‌లో వెళ్లే వారికి తాగునీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ జాతరలో వైద్య సేవలు అందించడం కోసం 40 బైక్ అంబులెన్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఏటూరునాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, దేవాదాయశాఖ అధికారి రాజేందర్, ఇంజినీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మోడల్ అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో మహిళా-శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోడల్ అంగాన్‌వాడీ కేంద్రాన్ని, పుట్ట మల్లన్న గుడి దగ్గర బోరు మోటార్‌ను మంత్రి దనసరి సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్ఠికాహారం అందించాలన్నారు. మొదటి అక్షరాభ్యాసం ఇక్కడి నుంచే మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. త్వరలోనే రోడ్డు పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారభించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) శ్రీజ, ఐసీడీఎస్ అధికారి, అంగన్‌వాడీ టీచర్‌తో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



వసతులను మంత్రి సీతక్క పరిశీలన

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద సందర్శకుల కోసం ఏర్పాటు చేస్తున్న వసతులను మంత్రి సీతక్క మంగళవారం పరిశీలించారు. మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకునే ముందుగా లక్షలాది మంది గట్టమ్మను దర్శించుకుంటారు. వారికి మంచి నీటి సమస్య, మరుగు దొడ్లు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీజ, ఆర్డీవో సత్యాపాల్ రెడ్డి, డీఎస్పీ రవీందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆదివాసీ తెగల సమ్మేళనం

నవతెలంగాణ- తాడ్వాయి

ఆదివాసి స్వయం ప్రతిపత్తి కోసం పోరాడి అశువులు బాసిన వీరుల పోరాటాన్ని స్ఫూర్తిగా ఆదివాసీలు తమ సంస్కతి, సాంప్రదాయాలు, హక్కుల పరిరక్షణకు, ఉద్యమ కార్యచరణ కొనసాగింపునకు సమ్మక్క- సారక్క మేడారం జాతర ప్రాంగణంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో మంగళవారం ఆదివాసీ తెగల సమ్మేళనం నిర్వహించారు. మొదట సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. తుడుం దెబ్బ ఆదివాసీ సంఘాలకు పూజారులు ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. నాయకపోడ్ లక్ష్మీదేవరా కళా సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవి కళా ప్రదర్శన, ఆదివాసి నత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ ఆదివాసి తెగల సమ్మేళనానికి కోయ, గోండి, పర్ధాన్, కోలాం, నాయకపోడ్, కొండరెడ్డి, మన్నేవార్, చెంచు, తోటి, ఆంద్ ఆదివాసి తెగలవారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, మాజీ ఎమ్మెల్యే మాజీ జెడ్పి చైర్మన్ చంద లింగయ్య, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ వనదేవతల మహా జాతర ఆదివాసి సాంప్రదాయాలకు ప్రకారం నిర్వహించాలన్నారు. మేడారం ట్రస్ట్ బోర్డ్ కమిటీలో కూడా పూర్తిగా ఆదివాసీలనే నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో క్రమక్ర మంగా ఆదివాసీలు అస్తిత్వాన్ని కోల్పోతున్నారని అన్నారు. ఆదివాసీలు భూమి పరీక్షల కోసం 5వ షెడ్యూల్ స్వయంపాలన సాగించేందుకు ఆదివాసీ ప్రజలంతా ఏకమై స్వయం ప్రతిపత్తి సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేల సత్యం, జిల్లా పీసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, చింత కృష్ణ, భూర్క యాదగిరి, కబ్బాక శ్రావణ్, యాప అశోక్, పొడెం రత్నం, పొడెం కష్ణ ప్రసాద్, మేడారం అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన బోజారావు, వట్టం జనార్ధన్, చంద మహేష్, మల్లెల రాంబాబు, పొడుగు శ్రీనాథం, వెనక చంద్రకళ, జీసీడీఓ సుగుణ, ఆదివాసి మహిళా అధ్యక్షురాలు ఇర్ప విజయ, నర్సంపేట డివిజన్ అధ్యక్షురాలు పొడెం రాణి, తదితరులు పాల్గొన్నారు.





60 ఎకరాల్లో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







- జాతర పనులను పరిశీలన

నవతెలంగాణ -తాడ్వాయి

ఆసియా ఖండంలోని అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరైన మేడారం మహా జాతర అభివృద్ధి పనులను మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ శరత్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెల ఆలయ పరిసరాల్లో జాతరకు వచ్చే ముఖ్య అతిథుల కోసం ఏర్పాటు చేసిన కంటైనర్ అతిథి గృహాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని క్యూలైన్‌లను పరిశీలించి జిల్లా కలెక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు సందర్శకుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున 60 ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. గత జాతరలో 40 ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈసారి మరో 20 ఎకరాలు కలుపుకొని 60 ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సందర్శకుల సౌకర్యార్థం ఆర్టీసీ 6వేల బస్సులను నడపనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, దేవదాయశాఖ అధికారి రాజేందర్, స్థానిక ఎమ్మార్వో తోట రవీందర్, ప్రోటోకాల్ అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీఓగా చిత్ర మిశ్రా

- జాతర వరకు అంకిత కొనసాగింపు



నవతెలంగాణ-ఎటూర్‌నాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం ఐటీడీఏ పీఓగా కొనసాగుతున్న అంకిత్‌ను నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా, నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్‌గా కొనసాగుతున్న చిత్ర మిశ్రానును ఏటూరునాగారం ఐటీడీఏ పీఓగా నియమిస్తూ సోమవారం రాత్రి సీఎస్ శాంతికుమారి ఉత్వర్వు లను జారీ చేశారు. ఈ మేరకు చిత్రమిశ్రా మంగళ వారం ఏటూరునాగారం ఐటీడీఏకు చేరుకొని అంకిత్ నుంచి చార్జ్ తీసుకొని విధుల్లో చేరారు. అయితే రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి మంగళ వారం సాయంత్రం సమాచారం ఐటీడీఏకు అం దింది. ఐటీడీఏ పీఓగా అంకిత్‌ను మేడారం జాతర వరకు కొనసాగించాలని మౌఖికంగా ఆదేశాలు రావ డంతో చిత్రమిశ్రా తిరిగి తన విధుల్లోకి వెళ్లిపోయి నట్లు సమాచారం. అయితే మేడారం జాతరకు మరో వారం రోజులే ఉండడంతో జాతరలో అన్ని విభాగాల్లో నిమగ్నమై ఉన్న ఐటీడీఏ పీఓగా అంకిత్‌ను కొనసాగించాలనే సమాలోచనలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జాతర 21 నుంచి 24 వరకు కొనసాగడంతో ఈ జాతరకు కావాల్సిన ఏర్పాట్లను పీఓ అంకిత్ దగ్గరుండి చూసుకోవాలని ఆదేశాలు ప్రభుత్వం నుంచి వచ్చాయి. దీంతో మరోవారం ఐటీడీఏ పీఓగా అంకిత్ కొనసాగనున్నారు. జాతర ముగిసిన తర్వాత చిత్ర మిశ్రా ఏటూరు నాగారం ఐ టి డి ఏ పిఓ విధుల్లో చేరనున్నట్లు సమాచారం.

మేడారానికి కాలి నడకన.. రవళిరెడ్డికి అపూర్వ స్వాగతం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మేడారం మొక్కులు తీర్చడానికి కాలినడకన గట్టమ్మ వద్ద నుండి బయలుదేరిన టీపీసీసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డికి మండలంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సీతక్క అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే గట్టమ్మ వద్ద నుండి కాలినడకన మేడారం వనదేవతలను సందర్శిస్తానని ప్రత్యేక మొక్కులు చెల్లిస్తానని రవళిరెడ్డి పేర్కొంది. ఈమేరకు మంగళవారం ములుగు నుండి బయలుదేరిన రవళి రెడ్డి సాయంత్రం మండల కేంద్రానికి చేరుకున్నారు. కాలి నడకన గోవిందరావుపేట మండలానికి చేరిన రవళి రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి పూలమాలలు శాలువా తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మహిళా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు సునీత, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చొప్పదండి వసంత, ఎంపీటీసీ చాపల ఉమాదేవి, సామ శ్రీలత, తోకల అహల్య, గోపిదాసు వజ్రమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

జిల్లా సంక్షేమ అధికారిణిగా స్వర్ణలత లెనినా బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ- ములుగు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సిడిపిఓగా విధులు నిర్వర్తిస్తున్న స్వర్ణలత లెనినా మంగళవారం ములుగు డీడబ్ల్యుఓగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీల్లో భాగంగా ములుగు జిల్లాకి విచ్చేసిన ఆమె ప్రస్తుత జిల్లా సంక్షేమ అధికారిణి ఈపి ప్రేమలత వద్దనుండి బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా మహిలాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న సిడిపిఓలు, సూపర్వైజర్లు, వివిధ విభాగాలైన డిసిపియు, సిహెచ్ఎల్, బాల సదనం, డిహెచ్‌ఈడబ్ల్యూ సఖిలలో పని చేస్తున్న సిబ్బందిని ప్రస్తుత డీడబ్ల్యుఓ ప్రేమలత, నూతన డీడబ్ల్యుఓ అయిన స్వర్ణలత లెనినకు పరిచయం చేశారు. అనంతరం వారంతా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీడబ్ల్యూఓ స్వర్ణలత లేనినాకు స్వాగతం పలికారు.



కాండం తొలుచు పురుగు ఉధృతి నివారణకు చర్యలు తీసుకోవాలి

- ఏటూర్‌నాగారం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

యాసంగి వరి పంటలో కాండం తొలుచుపురుగు ఉధృతి నివారణకు చర్యలు చేపట్టాలని ఏటూర్‌నాగారం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని వరి పంట క్షేత్రాలను స్థానిక ఏవోకే జితేందర్ రెడ్డితో కలిసి పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సంవత్సరం కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉందని, సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నారు. పిలక దశలో ఎకరానికి మూడు లింగాకర్షణ బుట్టలు అమర్చి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. . నారుమడి దశలో పురుగు ఉధృతి ఉంటే కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను 600 గ్రాములు పిప్రో నిల్ గుళికలు వేసి పిచికారి చేయాలన్నారు. నాటిన 15 రోజుల వయసులో పిలక చేస్తున్న తరుణంలో కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 10 కిలోలు, కాట్రాపు హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు ఎకరానికి 8 కిలోలు, క్లోరంతనిలప్రోలు ఫోర్ జి గుళికలు నాలుగు కిలోలు ఎకరానికి 20 నుండి 25 కేజీల ఇసుకలో కలిపి వెదజల్లి నివారించుకోవచ్చని అన్నారు. మోగి పురుగు నివారణకు 10 జి లేదా సేంద్రియ గుళికలను యూరియాతో కలిపి వేయాలన్నారు. వరి పొట్ట దశలో రెక్కల పురుగు ఉధృతి ఉంటే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం ఎస్పీ రెండు గ్రాములు లీటరు నీటికి చొప్పున ఎకరానికి 400 గ్రాములు లేదా క్లోరంతా నిలప్రోలు 0.3 ఏం ఎల్ ఏకరానికి 60 మిల్లీలీటర్ల చొప్పున లేదా ఐపో సైక్లోసిరం 0.6ఎంయల్ 128 లీటర్ల చొప్పున పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భూపాల్ రెడ్డితో పాటు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్స్ కోసం వినతి

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని కోరుతూ మంగళవారం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చైర్మన్ కోడెల నరేష్ ఆధ్వర్యంలో ఇంఛార్జి ఎంపీడీవో ఆలేటి సుదర్శన్‌కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల నుండి అనేక మంది ప్రజలు తమ నిత్యావసారాలకు,ప్రభుత్వ కార్యాలయాలకు మండల కేంద్రానికి వస్తూపోతుంటారని మరుగు దొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరుగు దొడ్లు లేక మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలుగుతుందన్నారు.అధికారులు స్పందించి మండల కేంద్రంలో మరుగు దొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, గౌరవ సలహాదారుడు ఈక రాకేష్,కార్యవర్గ సభ్యులు రోహిత్,ఇంత్యాజ్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదకు వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక చేయూత



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన నల్లబెల్లి నిషాంత్ - శ్రావణి దంపతుల కుమారుడు ప్రశాంతి అసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 వేలు కుటుంబ సభ్యులకు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనపల్లి శ్రీనివాస్, నాయకులు కొమ్ము శ్రీకాంత్, కందికొండ రాజు, మాదాసి రాంబాబు, మర్రి క్రాంతి, కునమల్ల అనిల్, కాయిత రాజీవ్, నాగరాజు, రాజు, ఉదయశంకర్, గుండ లక్ష్మణ్, మహేందర్, దేవ, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మద్ది మేడారంలో హుండీల ఏర్పాటు



నవతెలంగాణ-నల్లబెల్లి

శ్రీ సమ్మక్క సారలమ్మ మద్ది మేడారం జాతరలో దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం హుండీలను ఏర్పాటు చేశారు. నల్లబెల్లి మండలంలోని నాగరాజు పల్లి గ్రామపంచాయతీ శివారు సమ్మక్క సారలమ్మ మద్ది మేడారం జాతర ప్రాంగణంలో జరగబోయే జాతరను ఉద్దేశించి దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశానుసారం హుండీలను ఏర్పాటు చేసి సీలు వేయడం జరిగిందని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ అథారిటీ బిక్షమాచారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, స్థానిక పోలీస్ శాఖ, అమ్మవార్ల పూజారులు దురిశెట్టి సమ్మయ్య, నాగరాజు తదితర భక్తులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ గ్రామాభివద్ధికి సహకరించాలని గోరుగుట్ట తండా ప్రత్యేక అధికారి గటిక రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజేష్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి దయాకర్, నరసింహ, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ ఏర్పాటు

మండలంలోని ఏనుగల్ శివారులోని మాల్యా తండాలో మంగళవారం దన్‌మెట్టుగుట్ట శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం ముందు ఎంపీటీసీ భూక్య భాస్కర్ తన ఎంపీటీసీ నిధులతో మంగళవారం సాయంత్రం హైమాస్ట్‌లైట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువులు భాస్కర్‌ను అభినందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో జరుగుతున్న విద్యార్థు ల ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించాలని ధర్మ స్టూడెంట్స్ యూనియన్ కేయూ కమిటీ ఇన్చార్జి పి.విష్ణు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ ఆత్మహత్యలకు కారణమైన వారిపై, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనేకమంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న నారాయణ, శ్రీచైతన్య కాలేజీలను తెలంగాణలో నిషేదించి యజమాన్యంపై కేసులు నమోదు చేయాలన్నారు. తెలంగాణలో 2014 నుండి 2023 వరకు 4వేల మంది మృతిచెందగా వారిలో సగం మంది ఈ కళాశాలల్లో చనిపోయిన వారేనన్నారు. సూసైడ్ నోట్స్ లో కాలేజ్ ప్రిన్సిపాల్, యజమాన్యం, ఇన్చార్జిలని, వార్డెన్ అని మెన్షన్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయాన్నారు. రాష్ట్ర, జాతీయ మానవహక్కుల కమిషన్ చొరవ తీసుకోవాలని, విద్యార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, చనిపోయిన ఆ కుటుంబాలకు ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ పట్ల ప్రభుత్వం స్పందించని యెడల ధర్మ స్టూడెంట్స్ యూనియన్ భవిష్యత్ కార్యక్రమం ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ విద్యార్థి నాయకులు అనిల్, పురుషోత్తం, నాగవేణి, సునీల్, ఠాగూర్, దినేష్, పవన్, పవన్, వంశీ, ఆదిత్య రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ భాషపై పట్టు పెంచేందుకే పరీక్షలు

- మండల విద్యాశాఖ అధికారి సారయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హనుమ కొండ బాలసముద్రంలోని ఓ ప్రైవేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ పాఠశాల, మోడల్ స్కూల్స్,కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలవిద్యార్థులకు స్పెల్‌విజార్డ్, డ్రామా కాంపిటీషన్స్ ను వరంగల్ ఆంగ్ల భాష ఉపాధ్యాయ అధ్యక్షుడు వంగర లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ నుండి ఏఎంఓ సారయ్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నేటి పోటీ ప్రపంచంను తట్టుకొని విద్యార్థులు సమాజంలో రాణించాలంటే ఆంగ్ల భాషపై పట్టు సాధించాలన్నారు. ఆంగ్లభాషపై విద్యార్థులలో భయాన్ని పోగొట్టి ఆంగ్లంపై విద్యార్థులు నైపుణ్యత సాధించే విధంగా విద్యార్థులకు స్పెల్ విజార్డ్, డ్రామా కాంపిటీషన్స్ విద్యాశాఖ సహకారంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిర్వహించే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి. వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు పూల శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినియోధర రాజ్, జిల్లా కార్యదర్శి వంశీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-దామెర

కృష్ణా నదిపై శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కెఆర్ఎంబికి అప్పగించడం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి తెలంగాణ హక్కుల పరిరక్షణ కొరకు బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నల్గొండ జిల్లా కేంద్రంలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు మద్దతుగా పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం నుండి టిఆర్ఎస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో కలిసి తరలి వెళ్లారు. ఎంపీపీ కాగితాల శంకర్ ,వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు గండురామకష్ణ, పున్నం సంపత్, మెంతుల రాజు, జన్ను సాంబయ్య తరలి వెళ్లారు.

నేడు అంతా మహిళా యుగమే

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పురుషాధిక్య ప్రపంచం అనేది గత కాలమని నేటి కాలం అంతా మహిళా యుగమేననిభూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.విజయ్‌కుమార్ అన్నారు. వడ్డేపల్లి పింగళి మహిళా కళాశాలలో నిర్వహించిన జాతీయ మహిళా దినోత్సవానికి ప్రిన్సిపాల్ ఆచార్య చంద్రమౌళి అధ్యక్షత వహించగా విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని అత్యున్నత స్థానాలలో స్థిరపడాలని కోరారు. ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ భారత కోకిల సరోజినీ నాయుడి జయంతిని మహిళా దినోత్సవంగా జరుపుకుంటారని నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, గతకాలంతో పోలిస్తే విద్యారంగంలో కూడా మహిళలదే పైచేయిగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవం పైన ఎన్‌సీసీ క్యాడెట్లచే మాబుషో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకష్ణారెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ డిటిచారి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్, ఎన్‌సీసీ ఇంచార్జ్ డాక్టర్ కల్పనలు పాల్గొన్నారు.

డాక్టర్ అజిత్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్, బిల్డింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన డాక్టర్ అజిత్ మహమ్మద్‌ను మంగళవారం సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అజిత్ మొహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేష్‌కుమార్, ఎండీ డాక్టర్ శ్రావణ్ కుమార్, వైద్యులు పోలా నటరాజ్, బందెల మోహన్ రావు, లక్ష్మీదీపక్, కస్తూరి ప్రమీల, శ్రీనివాస్, శ్రావణ్, మేఘన, అంజలి, హరీష్, రవి, మహేష్, సురేష్ పాల్గొన్నారు.

సీఎం కాన్వాయ్‌కి పూలతో కాంగ్రెస్ నాయకుల స్వాగతం





నవతెలంగాణ-శాయంపేట

సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజ్ పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి మేడిగడ్డ వరకు మంగళవారం బస్సు యాత్ర చేపట్టగా పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారి పేట స్టేజిపై కాంగ్రెస్ నాయకులు భారీగా స్వాగతం పలికారు. ముందుగా పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లో కస్టడీలో ఉంచుకున్నారు. సీఎం కాన్వాయ్ వచ్చే దారిలో రోప్ పార్టీతో కాంగ్రెస్ నాయకులను రోడ్డు పైకి రాకుండా భద్రత చర్యలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏ ఎం సి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, ఉప సర్పంచ్ కుక్కల బిక్షపతి, నాయకులు చిందం రవి, బాసాని మార్కండేయ, మారపల్లి రవీందర్, డిటి రెడ్డి, బాసాని శంకర్, వడ్డేపల్లి శ్రీనివాస్, పైడి, జంగారెడ్డి, రవి తదితరులు పాల్గొని సీఎం కాన్వాయ్ కి పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు.

సీఎంను మండల కాంగ్రెస్ నాయకులు

దామెర : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనలో భాగంగా దామెర మండలంలోని ఎస్ఎస్ఆర్ హోటల్ వద్ద విరామ సమయంలో దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి కి పూలకు బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, దామర శంకర్, దుబాసి రాజేందర్, కిన్నెర కోటి, రాస మల్ల కిరణ్, బిక్షపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి నినాదాలతో మర్మోగిన పరకాల

పరకాల : రాష్ట్ర అభివద్ధి ప్రదాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జై అంటూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ శ్రేణులతో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద సీఎం రాక సందర్భంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బస్సులో వెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలకు అభివాదం చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సైన్స్‌ఫేయిర్‌లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి ఇంగ్లీష మీడియం విద్యార్థిని దండు హిమబిందు తయారు చేసిన 'ఏయిర్ కూలర్ కమ్ వాటర్ కూలర్ ఎట్ ఫంక్షన్ హాల్' అనే ప్రయోగం జిల్లాస్థాయిలో తతీయ స్థానంలో నిలిచి తన సత్తానుచాటింది. జిల్లా వ్యాప్తంగా 598 ఎగ్జిబిట్స్ తన ప్రదర్శనలను ఇవ్వడం జరిగింది. ఈ ప్రయోగానికి గైడ్ టిచర్‌గా పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కాటం ధనలక్ష్మి వ్యవహరించారు. ఈ ప్రయోగం వాతావరణంలోని క్లోరోఫ్లోరో కార్బన్స్ తగ్గించి వాతావరణాన్ని కాపాడుతుంది. అదేవిధంగా ఓజోన్‌పొర దెబ్బతినకుండా ఈ ప్రయోగం దోహదపడుతుందని గైడ్ టీచర్ ధనలక్ష్మి పేర్కొన్నారు. ఈ బహుమతిని డీఈవో వాసంతి, సైన్స్ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు.

విద్యార్థిని హిమబిందును గైడ్‌టీచర్ ధనలక్ష్మిని హెచ్ఎం రాపాక సదానందం, ఎస్ఎంసి చైర్మన్ నీరటి ఎల్లయ్య, ఉపాధ్యాయులు, అభినందించారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం



సెర్ప్ శాంతి మండలం సమాఖ్య కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ నిధులతో బోర్ వెల్ పనులను ఎంపిపి కందకట్ల కళావతి నరహరి మంగళవారం ప్రారంభించారు. మండల ప్రజా పరిషత్ రూ.3లక్షల నిధులతో సెర్ప్ కార్యాలయంలో సంఘమేశ్వర శివాలయంలో, ఆరోగ్య ఉపకేంద్రంలో బోర్ వెల్ పనులు ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతో గ్రామాలలో శాశ్వత అభివద్ధి పనులు చేయటం ద్వారా ప్రజలకు మౌళికవసతులు ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, సొసైటీ డైరెక్టర్ పులి వీరస్వామి, రైతుబంధు మండలఅధ్యక్షులు కందకట్లనరహరి,నాయకులు మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రాజు, నాయకులు కోడూరి సదయ్య, నా గార్జున శర్మ, మునుకుంట్ల కోటేశ్వర్, వుండీల మల్లికార్జున్, ఎంఎస్ అధ్యక్షురాలు కల్యాణి, ఏపీఎం కిషన్, పంచాయితీ కార్యదర్శి రవీందర్, సీసీలు కుమారస్వామి, ఏలీయా, రాజయ్య, కృష్ణమూర్తి, సురేష్, కష్ణ, సుజాత, వీవోఏలు రామ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఇందిరమ్మ మహిళా సమైక్య భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి శనిగరం స్వరూప వెంకటేష్ కోరారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శనిగరం స్వరూప వెంకటేష్ హనుమకొండలో కలిసి అంగన్వాడి కేంద్రాల నిర్మాణానికి ఎల్కతుర్తి ఇందిరమ్మ మహిళా భవన, అంగన్ బడి భవన నిర్మాణ, మండల కేంద్రంలో యూత్ స్పోర్ట్స్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. వెంటనే స్పందించిన పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారని వెంకటేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, గుడిషాల శ్రీనివాస్, కడాయి రాజు, తంగేళ్లపల్లి రాజు, అంబాల రాజు, గుణశాల ప్రదీప్ గౌడ్, బొల్లె రాజు, పైడిపల్లి సుమలత, గోరంటాల దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నగర కమిషనర్‌పై పరువు నష్టం దావా వేస్తా

- చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పీ.లక్ష్మణ్

నవతెలంగాణ-వరంగల్



జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌పై కోటి రూపాయల పరువు నష్ట ధావా వేస్తున్నానని చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పెరుమల్ల లక్ష్మణ్ అన్నారు. జీడబ్ల్యుఎంసీ కార్యాలయం ఆవరణంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సోమవారం జీడబ్ల్యూఎంసీ నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమంలో చిన్న వడ్డె పల్లి చెరువు పరిరక్షణ సొసైటీ ఆధ్వర్యంలో పలు చెరువులలో కలుషిత మవుతున్నాయని, వినాయక విగ్రహాలు, గుర్రపు డెక్కలు తొలగించి, చెరువులలో ఏర్పడిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని గత మూడు నెలల నుండి 8 సార్లు ప్రతిపాదనలు ఇచ్చినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించినందుకు కమిషనర్ తీవ్ర ఆగ్రహంతో ఇతనిని గ్రీవెన్స్ సెల్ లోకి రానివ్వకండి ఇతని పరిరక్షణ సొసైటీ కి అంతా బోకస్ బ్లాక్‌మేయిలర్ అంటూ పోలీసులకు ఫిర్యాదు చేయండని తమను బెదిరించారని తెలిపారు. జీడబ్ల్యూ ఎంసీ గ్రీవెన్స్ లో ప్రశ్నించినందుకు తమ సంస్థకు ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేదని, బ్లాక్ మెలర్ అంటూ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పేరున పత్రికల్లో ప్రకటన విడుదల చేశారని, ప్రభుత్వ భూములను కాపాడుచూ పలు జాతీయ అవార్డులు రివార్డులను స్వీకరించిన తమ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి తమ మనోభావాలకు వ్యతిరేకంగా భయంకర అబద్దపు ఆరోపణలతో పోలీసు కేసు పెట్టి కేసు నమోదు చేయించాన్నారు. తమ కుటుంబ సభ్యులంతా తీవ్ర మనస్థా పం చెందామని తెలిపారు. నేటికీ కోల్కోలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిలువేరు నగేష్, పోతన వెంకటేశ్వర్లు, గణిపాక క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

డైరెక్టర్ ఆఫ్‌హెల్త్‌ను కలిసిన టీఎన్‌జీఓస్

నవతెలంగాణ-సుబేదారి



హన్మకొండ జిల్లా టీఎన్‌జీ ఓస్‌యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నూతన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.రవీందర్ నాయక్‌ను హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మార్గదర్శకత్వంలో ఆరోగ్య తెలంగాణ కోసం కషి చేస్తామన్నారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య,డైరెక్టర్ ఆఫ్ హెల్త్ యూనిట్ అధ్యక్షులు ప్రభాకర్,కార్యదర్శి హరి,కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, రామునాయక్,లక్ష్మీ ప్రసాద్, రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధీనంలో బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించడానికి హైదరాబాదు నుండి పరకాల మీదుగా వెళుతున్న సందర్భంలో సీఎం కాన్వాయ్ ని అడ్డుకుంటారనే ముందస్తు సమాచారంతో పోలీసులు టిఆర్ఎస్ తో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ వెళ్లిన అనంతరం టిఆర్ఎస్ నాయకులైన మడికొండ శీను, సమ్మిరెడ్డి, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు కళ్యాణ్, బిజెపి నాయకులు వీరస్వామి తదితరులను వదిలిపెట్టారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రము లోని స్ప్రెక్ట్రా హై స్కూల్ లో మంగళ వారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది.విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఆర్‌జేడీలు గా యశ్వంత్, సచిన్, డీఈఓ గా పోలు చంద్ర సాయిచరణ్, డిప్యూటీ డిఇఓ చేతన్, ఎం ఈ ఓ గా అక్షిత, ప్రిన్సిపాల్‌గా నవ్య వైస్ ప్రిన్సిపాల్‌లుగా శ్రీచరణ్, జాహ్నవి వ్యవహరించారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్‌లు జ్ఞానేందర్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి ,ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఈనెల 16న కార్మిక సమ్మెను జయప్రదం చేయండి







నవతెలంగాణ-వర్ధన్నపేట

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ఎస్‌కేఎం నాయకులు రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెల్లి రవిలు పిలుపునిచ్చారు. మంగళవారం వర్ధన్నపేట ఎఫ్‌సీఐ గోదాంలో కార్మికులచే సంయుక్త మోర్చా, కిసాన్ మోర్చా నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కార్పొరేట్ల పరంచేసిందని తెలిపారు. ఈ పదేళ్ల కాలంలో ఈ సంస్థల వంద వాటాలను తెగనమ్మిందని ఎన్ఎంపి పాలసీ ద్వారా మౌళిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తుందని విమర్శించారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నదని వారు విమర్శించారు. మోడీ చేసిన రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకం గా దేశవ్యాప్తంగా రైతులు పోరాడితే వాటిని ఉపసంహరించుకుంటున్నామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది కానీ ఇవే చట్టాలు మరో రూపం తీసుకురావడానికి యత్నిందని పేర్కొన్నారు.

రైతాంగ ఉద్యమ విరమణ సమయంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు ఇచ్చిన హామీలను బుట్ట దాఖలు చేసిందని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు, కనీసం మద్దతు ధర హక్కు చట్టం, రుణ విమోచన చట్టం చేయలేదన్నారు. దేశ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమై ప్రజల్లో మతోన్మాద విధానాలతో విభజన చేస్తూ మత ఘర్షణలకు రెచ్చగొడుతుందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ తన మాతసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయుటకు పూనుకుందన్నారు. మోడీ ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరుగు బంద్, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీనివాస్, జలగం సామేల్, మైదం పాణి, ఆరోగ్యం, జలగం సుమన్, భుజంగం, బిక్షపతి, రామకష్ణ, వేణు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భారత్‌బంద్‌ను విజవంతం చేయండి

ఎల్కతుర్తి : ఈనెల16న జరగబోయే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్ల అశోక్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చి పదేళ్లుపూర్తవుతున్నా రైతు, కార్మిక, ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తారని చెప్పి నేటికీ ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్ల పుల్ల అశోక్ మాట్లాడుతూ కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేశారన్నారు. కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోట్ల మందికి వర్తింపజేసే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు రూ.10వేలకు పెంచాలన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్స్ ఓపిఎస్‌ను పునరుద్దరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ కమిషన్‌ను నియమించకుండా జాప్యం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల సరూప, లోకిని స్వరూప, మమత, సరోజన, అరుణ, సుకన్య, రమేష్, శీను, రాధా, రమ, సుబ్రహ్మణ్యం, కార్తిక, షణ్ముఖం, రజిత, సౌజన్య, లక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఎంహెచ్‌ఓకు సమ్మె నోటీసు

కాశిబుగ్గ : ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలని మంగళవారం నగరంలోని ఎస్ఆర్ఆర్ తోట అర్బన్ హెల్త్ సెంటర్ లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావుకు ఎన్.హెచ్.ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం ఆల్ కేడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఈ నెల 16న హైదరాబాదులోని నేషనల్ హెల్త్ మిషన్ కార్యాలయం ముందు చేయనున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు డిసెంబర్, జనవరి నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేకల మంజుల, మౌనిక, సంధ్య, రాజేశ్వరి, నూకల అంజి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్-జనగామ
బుధవారం | ఫిబ్రవరి 14, 2024 | www.navatelangana.com

గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారని పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నాగవల్లి తెలిపారు. ఈ సందర్భంగా నాగవల్లి మాట్లాడుతూ ఫౌండేషన్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య సహకారంతో విద్యార్థినిలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు మహేందర్, దేవేందర్, సతీష్, ప్రేమ్ కుమార్, కుమార్, గురుకుల పాఠశాల వార్డెన్ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

- మున్సిపల్ కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ భావితరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలతో పరిసరాలు, గాలి, నీరు కలుషితమవుతాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని విధిగా తగ్గించాలన్నారు. ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్స్‌ను ఆన్లైన్ ద్వారా చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలన్నారు. ప్రతీ ఒక్కరు తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ బండికి అందించాలన్నారు.

మానుకోట సీఐగా దేవేందర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ టౌన్ సీఐగా పెండ్యాల దేవేందర్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణ ప్రముఖులు సిఐని కలిసి అభినందనలు తెలిపారు.

రూరల్ సీఐగా శరవయ్య...



మహబూబాబాద్ రూరల్ సీఐగా పి.శరవయ్య బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో సిబ్బందితో మాట్లాడి సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పాలకుర్తి ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ఎస్ఐగా మోడం సాయి ప్రసన్న కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించడంతో మంగళవారం కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు కమ్మగాని నాగన్న ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రత కోసం ప్రజలు సహకరించాలని కోరారు.

నూతన ఎంపీడీవోగా మంగమ్మ



నవతెలంగాణ-గార్ల

మండలానికి నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా యం.మంగమ్మ బాధ్యతలు చేపట్టనున్నారు. మంగమ్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచు పల్లి మండల ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన మంగమ్మ ఎలక్షన్ బదిలీ పై మండలానికి ఎంపిడివోగా రానున్నారు.కాగా ఇక్కడ ఎంపిడివోగా విధులు నిర్వహించిన రవీందర్ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలానికి బదిలీపై వెళ్ళారు.

శివసేనారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట యూత్ మండలాధ్యక్షులు చిటకొరు సంపత్, ఎండీ అబ్బస్ ఉన్నారు.

క్రీడాకారాలుకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-లింగాలఘనపురం

వడిచర్ల గ్రామ కాంగ్రెస్ కార్యకర్త యాకూబ్ కూతురు నాజియా షాట్‌పుట్ క్రీడలో ప్రతిభను కనబరిచి గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగే పోటీలకు వెళ్లడానికి వడిచర్ల గ్రామ కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

దేశ వ్యాప్త బంద్ జయప్రదం చేయాలి





నవతెలంగాణ-గార్ల

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు కోరారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐకేఎంఎస్ అధ్వర్యంలో మంగళవారం మండలంలోని అంజనాపురం, కిష్టాపురం గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగా సంస్థల సహజ వనరులను కార్పోరేట్ల పరం చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం వాటాలను అమ్మిందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు జరిగే సమ్మెలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు భాను, దేవా, రవి, భాస్కర్,రాములు, ఊక్లా తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : దేశవ్యాప్త గ్రామీణ బందును విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు తెలిపారు.మండల కేంద్రంలో స్థానిక విశ్రాంతిభవనంలో తోట నరసయ్య అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగు కోడ్ చట్టాలు రద్దు చేయాలని. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని,ఉపాధిహామీ పని దినాలు పెంచాలని రోజు వారీ కూలీ 600 ఇవ్వాలని, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలని 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో ప్రజలు కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పేరుమాండ్ల పుల్లయ్య, వెంకన్న, రాంకోటి, శ్రీను, ఐలేష్, రవి పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ అరుణపై రైతులదాడి అమానుషం..!

- మండల ఆర్యవైశ్య సంఘం

అధ్యక్షులు తల్లడ వెంకటరామారావు

నవతెలంగాణ-మరిపెడ

అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణపై రైతులు దాడి చేయడం అమానుషమని మరిపెడ ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షులు తల్లడ వెంకటరామారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గోవర్ధనరావు, కోశాధికారి తల్లాడ సురేశ్,జిల్లా కోశాధికారి పువ్వాడ హరి ప్రసాద్‌లతో కలిసి వెంకట రామారావు మాట్లాడుతూ అచ్చంపేట మార్కెట్ చైర్మన్ పై జరిగిన దాడిని,ఆర్యవైశ్యులసంఘం తీవ్రంగా ఖండి స్తుందన్నారు. ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్‌గా ఉండడం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాటుపడుతున్నారని ఆరోపించారు.సమాజంలో అన్ని కులాలతో పాటు ఆర్యవైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కుఉందన్నారు. తూకాలలో మోసాల జరిగితే గిట్టుబాటు ధర లభించక పోతే చైర్మన్‌కు సెక్రటరీకి కానీ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. రైతులు ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమైన చర్యని అన్నారు. ఇప్పటి వరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్‌లు చేసిన వారు ఉన్నారు. కానీ ఏ మార్కెట్ చైర్మన్ పై కూడా ఈ లాంటిదాడి చేయలేదన్నారు. మళ్లీ ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని దోషులను శిక్షించేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టేందుకు కూడా ఆర్యవైశ్యుల సంఘం సిద్ధంగా ఉన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 223 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మూడో విడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా 230 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 7గురు గైరాజరై 224 మంది పరీక్షలకు హాజరైనట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 417 మంది హాజరు కావాల్సి ఉండగా 58 మంది గైరాజారు కాగా 359 మంది పరీక్షలకు హాజరైనట్లు పేర్కొన్నారు. సాయంత్రం జనరల్ విభాగంలో 214 మందికిగాను ముగ్గురు గైరాజరయ్యారని 211 మంది పరీక్షకు హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 370 మంది హాజరు కావాల్సి ఉండగా 36 మంది గైరాజరయ్యారని 334 మంది పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. తనతో పాటు డీఈసీ సభ్యులు కే. అంజనేయ, రాజు జనగామ, సాయివాణి ఒకేషనల్ జూనియర్ కళాశాల, గాయత్రీ జూనియర్ కళాశాలలో సందర్శించినట్లు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ఆదివారం రోజున ఈతకు వెళ్లి ఆరో తరగతి విద్యార్థి గంధం యాకూబ్ దుర్మరణం చెందగా పాఠశాల సిబ్బంది 13 వేల రూపాయలను వారి తల్లిదండ్రులు గంధం స్వామి-రూపలకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్, అమ్మపురం గ్రామ స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొలుపుల వీరన్న కుమారుడు కొలుపుల వినయ్ తన తండ్రి ద్వారా విషయాని తెలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరన్న, మంజుల, రాజా బేగం, సరిత, నాగ మల్లయ్య, తస్లీమా, కళ్యాణి, సంగీత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

17న జాబ్ మేళా : ఉమా రాణి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17న ప్రైవేటు రంగంలో నిరుద్యోగమళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఉమారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ కంపెనీలు ఈ ఉద్యోగమేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు తమ ధ్రువీకరణ పత్రాలతో కలెక్టరేట్‌లోని రెండవ అంతస్తు 29వ రూమ్‌లో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 7997973327 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | ఫిబ్రవరి 14, 2024 | www.navatelangana.com

మేడారానికి పోటెత్తిన సందర్శకులు..








వనదేవతలకు ప్రత్యేక మొక్కులు

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకునేందుకు ఆదివారం సందర్శకులు పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చి సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు.



దేశంలో ఇంత పెద్ద కుంభకోణం ఇంకోటి లేదు

94 వేల కోట్ల ఖర్చుతో 90 వేల ఎకరాలకు నీళ్ళిచారు


సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-మహాదేవపూర్

దేశంలో ఇంత పెద్ద కుంభకోణం ఇంకోటి లేదు అని, రూ.94 వేల కోట్ల ఖర్చుతో 90 వేల ఎకరాలకు నీళ్లిచ్చారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు విమర్శించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్‌ని మంగళవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితోపాటు మంత్రుల బృందంతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి కాళేశ్వరం ప్రాజక్ట్ కట్టారని అన్నారు. రూ.38వేల కోట్ల ప్రాజెక్ట్‌ను రీడిజైన్ పేరుతో 94 వేల కోట్ల కర్చు పెట్టారని ఆరోపించారు. ఇంకా రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని, బ్యారేజ్ కట్టి నీటిని నిల్వ చేసి ఎన్నికల ముందు పబ్లిసిటీ చేసుకున్నారని అన్నారు. ఇది బారి కుంభకోణం అని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అక్టోబర్ 21 న ప్రమాదం జరిగితే ఈరోజు వరకు కూడా కేసిఆర్ ఒక్క మాట మాట్లాడలేదు.అన్నారు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి నేష్నల్ డ్యాం సేఫ్టీ అధికారులు ముందే చెప్పారని, మేడి గడ్డ ప్రాజెక్ట్ ఒక ఫెయిల్యూర్ ప్రాజక్ట్ అని తెలిపారు. పూర్తీ సమాచారం తో డ్యాం సేఫ్టీ అధికారుల సూచనల తో ముందుకు పోతామన్నారు. రూ.94 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వదా చేసినట్టు చెప్పారు. మేడి గడ్డ పగుళ్ల కాదు తెలంగాణ ప్రజల గుండె పగుళ్ల అన్నారు. 3 ఏళ్లలో నిర్మించడం 8ఏళ్లలో కూలి పోవడం విడ్డూరమన్నారు. ప్రాజెక్ట్ డిజైన్ చేయడమే తప్పుగా చేశారన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం లోనే అతి పెద్ద లోపం ఉందని, నాణ్యత లోపంతో నిర్మాణం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా 10 ఏళ్ళు అయినా ఈ ప్రాజెక్ట్ పూర్తీ స్థాయిలో అందుబాటులోకి రాదన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డ పర్యటన దృశ్యమాలిక






సీఎం మోదాలో మొదటిసారి వచ్చన రేవంత్‌కు కృతజ్ఞతలు : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్‌ని తనిఖీ చేయడానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రుల బృందం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంగళవారం మేడిగడ్డ చేరుకున్నారు. మొదట వారికి జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్ బాబు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. విజిలెన్స్ ఎంక్వైరీ తరువాత కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబందించిన వాస్తవాలపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. రాష్ట్ర శాసన సభ లో అన్ని పార్టీల ఎమ్మెల్యేలను ఇక్కడికి ఆహ్వానించాం అన్నారు. ప్రాజెక్ట్ లో ఇక్కడ కనబడుతున్న బీటలు చూస్తే కుంభకోణం ఎంత జరిగిందో అర్థం అవుతుందన్నారు. మొట్ట మొదటి సారి ముఖ్య మంత్రి హోదాలో తమ ప్రాంతానికి వచ్చిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.